



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 32, పేజీలు - 08

గురువారం, మే 30, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


## పదేళ్లలో తెలంగాణకు
# రాచరిక పోకడలు వచ్చాయా.?



### - సీఎం రేవంత్ ఏం మార్చాలనుకుంటున్నారు.?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా ఉండాలని తెలంగాణ ప్రజలు కోరుకోవడానికి ప్రధాన కారణాల్లో ఒకటి సాంస్కృతిక వైరుధ్యం. భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడినప్పటికి తెలంగాణలో ప్రజల సాంస్కృతిక జీవనం ఏపీ ప్రజల సాంస్కృతిక జీవనం భిన్నంగా ఉంటాయి. విభజన డిమాండ్ పెరగడానికి ఇది కూడా ఓ కారణం. తెలంగాణ ఏర్పడిన తర్వాత తన సాంస్కృతిక వైభవాన్ని తెలంగాణ చాటుకుంటూ వస్తోంది. ఈ క్రమంలో కేసీఆర్ తెలంగాణ గీతాన్ని , తెలంగాణ చిహ్నాన్ని, తెలంగాణ తల్లి విగ్రహాలకు రూపకల్పన చేశారు. అధికారికంగా ప్రకటించారు. తెలంగాణ సాంస్కృతిక వైభవం అంతా ఉట్టిపడేలా వాటిని రూపొందించామని ప్రకటించారు. పదేళ్ల తర్వాత ఇప్పు డు అధికారం మారడంతో కేసీఆర్ ప్రభుత్వం రూపొందించిన అన్ని గుర్తులను తీసేసి కొత్త వాటికి రూపకల్పన చేస్తున్నారు. జూన్ రెండో తేదీన తెలంగాణ పదో ఆవిర్భావ దినోత్సవం రోజున అధికారికం చేయబోతున్నారు. కేసీఆర్ సర్కార్ రూపొందించిన చిహ్నాల్లో రాచరిక పోకడలు ఉన్నాయని అందుకే మార్పు చేస్తున్నామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తల్లి విగ్రహం కేసీఆర్ కుమార్తె కవితను పోలి ఉందని మొదటి నుంచి విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో మార్పులకు శ్రీకారం చుట్టారు.

#### ఉద్యమాన్ని నడిపించిన జయ జయహే తెలంగాణ పాటకు గుర్తింపునివ్వని కేసీఆర్ ప్రభుత్వం

అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం' గీతాన్ని 'తెలంగాణ రాష్ట్ర గీతం'గా మారుస్తామని ఎన్నికల ప్రచార సభల్లోనే రేవంత్ రెడ్డి ప్రకటించారు. అన్నట్లుగానే అధికారంలోకి వచ్చిన తర్వాత ఫిబ్రవరిలో జరిగిన కేబినెట్ భేటీలో మార్పు నిర్ణయం తీసుకున్నారు. నిజానికి తెలంగాణ గేయం ఇప్పటి వరకూ లేదు. 2021 మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అందెశ్రీ రచించిన 'జయ జయహే తెలంగాణ'

6లో

## భానుడి ఉగ్రరూపం

### - ఢిల్లీలో 52.3 డిగ్రీలు నమోదు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఈసారి వేసవి కాలంలో భారతదేశంలో ఎండలు మండిపోతున్నాయి. మధ్యాహ్నం సమయంలో బయటికి రావాలంటేనే జనం తీవ్రంగా భయపడిపోతున్నారు. ఈ క్రమంలోనే దేశ చరిత్రలోనే తొలిసారి అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం ఏకంగా 52.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం తీవ్ర సంచలనంగా మారింది. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఢిల్లీలోని ప్రజలు ఎండ వేడిమికి తాళలేకపోతున్నారు. ఓ వైపు ఎండలు మండిపోతుండటంతో మరోవైపు కరెంటు వినియోగం భారీగా పెరుగుతోంది. ఇక అదే సమయంలో ఢిల్లీలో పలు చోట్ల వర్షం కూడా పడింది. అయితే ఎడారి రాష్ట్రమైన రాజస్థాన్ కంటే ఢిల్లీలో అధిక ఉష్ణోగ్రత నమోదు కావడం గమనార్హం. ఢిల్లీలోని ముంగేష్‌పూర్‌లో ఉన్న వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం బుధవారం మధ్యాహ్నం 2.30 గంటలకు 52.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ క్రమంలోనే ఎండలు, వేడి గాలులు తట్టుకోలేక ఫ్యాన్లు, ఏసీలు, కూలర్ల వినియోగం భారీగా పెరగడంతో ఢిల్లీలో ఎప్పుడూ లేనంతగా విద్యుత్ వినియోగం జరుగుతోంది. బుధవారం ఏకంగా ఢిల్లీలో విద్యుత్ వినియోగం 8302 మెగావాట్లకు చేరింది. మరోవైపు ఢిల్లీలో రికార్డ్ ఉష్ణోగ్రత నమోదైన అనంతరం తాజాగా పలు చోట్ల వర్షం కురిసింది.

6లో

## ఏపీలో కాకరేపుతున్న
# పోస్టల్ పంచాయితీ

### - అర్ధరాత్రి తర్వాతే మొత్తం ఫలితాలు

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో పోస్టల్ బ్యాలెట్ల వివాదం నానాటికి ముదురుతోంది. రాష్ట్రంలో తొలిసారిగా భారీ సంఖ్యలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జరిగింది. ఎన్నికల సిబ్బందితో పాటు పోలింగ్ కేంద్రాలకు రాలేని వృద్ధులకు కూడా పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించడంతో బ్యాలెట్ ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఐదున్నర లక్షలకు పైగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు సమాచారం. ప్రతి పోస్టల్ బ్యాలెట్‌పై ఆర్వోలు సంతకం చేయాల్సి ఉండగా, కొందరు చేయలేదు. దీంతో ఆర్వో సంతకం లేకపోయినా, ఆర్వో సీల్ లేకపోయినా వాటిని కూడా లెక్కించాలని కోరుతూ ఎన్డీఏ నేతలు కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఈసీ ఆర్వో సంతకం, సీల్ లేని వాటిని కూడా లెక్కించాలని ఆదేశాలిచ్చింది.




#### వైసీపీ అభ్యంతరం

పోస్టల్ బ్యాలెట్‌ను తిరస్కరించాల్సిన పరిస్థితి వస్తే లోపలి కవర్ తెరవకుండా తిరస్కరించాలని, అది కూడా ఫారం-13ఏలోని డిక్లరేషన్, ఫారం-13సీ లోని కవర్ బీ లోపల కనిపించని పక్షంలో

6లో

## ఓటమికి కారణాలు వెతుక్కుంటున్న వైసీపీ

### - బీ అలర్ట్ అంటూ టీడీపీ నేతలతో చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తర్వాత విదేశాలకు వెళ్లిపోయిన టీడీపీ అధినేత చంద్రబాబు నిన్న తిరిగి వచ్చారు. రాష్ట్రంలో ఎన్నికల ఓట్ల లెక్కింపు, ఫలితాలకు ఏర్పాట్లు సాగుతున్న నేపథ్యంలో తిరిగి వచ్చిన చంద్రబాబు బుధవారం పార్టీలో కీలక నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో కౌంటింగ్ డే ప్లాన్ పై నేతలతో ఆయన చర్చించారు. ముఖ్యంగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల విషయంలో వైసీపీ మాటల యుద్ధం సాగిస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని బాబు సూచించారు. ఎన్నికల్లో ఎంత అనుకూలంగా ఓటింగ్ పడినా, కౌంటింగ్ లో అప్రమత్తంగా లేకపోవడం వల్ల ఫలితాలు

6లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో
# సంచలనాలు

### - 1200మంది ఫోన్లు ట్యాపింగ్ - మూసీలో హార్డ్‌డిస్కులు
### - ప్రణీత్ రావు వాంగ్మూలంలో విస్తుపోయే విషయాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. రాష్ట్రంలో గత ఎన్నికల పోలింగ్ దాకా ఫోన్ ట్యాపింగ్ చేయడం జరిగిందని నిందితుడిగా ఉన్న మాజీ పోలీస్ అధికారి ప్రణీత్ రావు వాంగ్మూలం ఇచ్చారు. ఇక ఈ వాంగ్మూలంలో ప్రణీత్ రావు అనేక సంచలన విషయాలను వెల్లడించారు.



#### ఫోన్ ట్యాపింగ్ ఎలా చేశారో వాంగ్మూలంలో చెప్పిన ప్రణీత్ రావు

ప్రణీత్ రావు మొత్తం ఫోన్ ట్యాపింగ్ కేసులో 1200 మంది ఫోన్లు టాప్ చేసినట్టు వెల్లడించారు. రాజకీయ పార్టీల నేతలు, ప్రతిపక్ష నేతలు, జడ్జిలు, కుటుంబ సభ్యులు, మీడియా పెద్దలు, జర్నలిస్టులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు. వ్యాపారస్తులు ఇలా 1200 మంది ఫోన్లు టాప్ చేసినట్టు పేర్కొన్నారు. ప్రభాకర్ రావు సహాయంతో 17 సిస్టంల ద్వారా, 56 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకొని ట్యాపింగ్ కొనసాగించాం అన్నారు.

#### ఫోన్ ట్యాపింగ్ కోసం ఆ ల్యాబ్ సాయం

ఎప్పటికప్పుడు సిబ్బందితో టచ్ లో ఉన్నానని, అధికారికంగా మూడు ఫోన్లను ఉపయోగించానని, అనధికారికంగా ఐదు ఫోన్లతో ఎప్పటికప్పుడు ఫోన్ ట్యాపింగ్ ను మానిటర్ చేశానని ప్రణీత్ రావు పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేయడం కోసం

6లో

# అసలు ప్రభుత్వం ఉందా.?

### - రేవంత్ సర్కారుపై
### కేటీఆర్ ప్రశ్నల వర్షం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలోని రైతులకు విత్తనాల పంపిణీ చేస్తున్న తీరు పట్ల మాజీ మంత్రి, భారతీయ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విత్తనాలు తీసుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆయన ఈ మేరకు ట్వీట్ చేశారు. విత్తనాల పంపిణీకి సంబంధించి ఇబ్బందులను చెబుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులకు సంబంధించిన వీడియోను పోస్ట్ చేస్తూ ట్వీట్ చేసిన కేటీఆర్ ప్రభుత్వ తీరు పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్టా.? లేనట్టా.? అని కేటీఆర్ ప్రశ్నించారు. విత్తనాల కోసం రైతులకు వెతలు తప్పడం లేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విత్తనాల పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాల్సిన వ్యవసాయ శాఖ మంత్రి ఎక్కడ ఉన్నారన్న కేటీఆర్ ముందు చూపు లేని

6లో



## రాజా సింగ్‌కు మరోసారి బెదిరింపు కాల్స్

### - పోలీసులు పట్టించుకోవడం లేదని ఆవేదన

6లో




## రాష్ట్ర చిహ్నం తుది రూపుపై
# సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

- జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి
- సమీక్షలో పాల్గొన్న కళాకారుడు రుద్ర రాజేశం, మంత్రి జూపల్లి, కోదండరాం
- ప్రజల పోరాటం, త్యాగాలు ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జూన్ 2వ తేదీన ఆవిర్భావ దశమ దినోత్సవాల కోసం తెలంగాణ సర్వసన్నద్ధమౌతోంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగే తొలి వేడుకలు కావడం వల్ల దీన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ వైభవంగా వ్యవస్థాపక దినోత్సవాలను జరుపుకోవడానికి చర్యలు

6లో

## కాంగ్రెస్‌తో పర్మినెంట్ పెళ్లేమీ కాలేదు



### - పొత్తుపై అరవింద్ కేజ్రీవాల్ ఆసక్తికర వ్యాఖ్య

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీతో పొత్తుపై ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ పొత్తు శాశ్వతం కాదని లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు మాత్రమే తాము ఒక్కటయ్యామన్నారు. బుధవారం 'ఇండియా టుడే' రాజ్ దీప్ సర్దేశాయ్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జూన్ 4న లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.'ఆమ్ ఆద్మీ పార్టీకి కాంగ్రెస్‌తో పర్మినెంట్ పెళ్లేమీ జరగలేదు.

6లో

## బైక్ అంటే బాబు, స్కూటీ అంటే పాప

### - హైదరాబాద్ చైల్డ్ ట్రాఫికింగ్ కేసులో వెలుగులోకి సంచలన విషయాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన చైల్డ్ ట్రాఫికింగ్ కేసులో తవ్వే కొద్ది విస్తుపోయే విషాయాలు వెలుగులోకి వస్తున్నాయి. బయట వ్యక్తులకు అనుమానం రాకుండా పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు కోడ్ భాషలో మాట్లాడుకొని రేట్ ఫిక్స్ చేసుకున్న తర్వాత పిల్లలను ఆయా వ్యక్తులకు ఇచ్చే వాళ్లు.

6లో



## ధరణి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం

### మంథని ఆర్డీఓ హనుమానాయక్



**మంథని ( ప్రశ్న న్యూస్)** ధరణి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని మంథని ఆర్డీఓ వి.హనుమ నాయక్ అన్నారు. సోమవారం రామగిరి తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి, ధరణిపై సమీక్ష నిర్వహించారు. మంథని మండలంలో 95 దరఖాస్తులు, రామగిరి లో 10, కమాన్ పూర్ లో 30, ముత్తారంలో 6 దరఖాస్తులు పెండింగ్ లో ఉండగా, వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. నాలా విత్ అవుట్ పీ.పీ.బి, టీ.ఎం - 33, పాస్ బుక్ కరెక్షన్, పేరు మార్పులు, కోర్టు కేసులు ఆర్డీవో పరిధిలోకి వచ్చాయని, గ్రీవెన్స్ ల్యాండ్ మ్యాటర్స్ (జీ.ఎల్.ఎం) తహసీల్దార్ పరిధిలోకి చేర్చడం జరిగింది అని తెలిపారు. జాతీయ రహదారి భూసేకరణ పై రివ్యూ చేశారు. కుల,నివాస సర్టిఫికెట్ లు ఎప్పటికప్పుడు విచారణ జరిపి జారీ చేయలని ఆర్డీఓ సూచించారు. అక్రమంగా మైనింగ్ ,మట్టి తరలింపులపై నిఘా ఉందన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ బోర్కారి రామచందర్ రావు, సీనియర్ అసిస్టెంట్ పొనగంటి సంపత్, ఆర్.ఐ పొట్ట రాజబాబు, అర్.నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల తెరిసేలోపు విద్యార్థులకు ఏకరూప దుస్తులు తయారు చేసి అందించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )స్థానిక పాపన్నపేట మండలం లోని పోచంపల్లి లో మహిళ స్వశక్తి సంఘం ఆధ్వర్యంలో లో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని బుదవారం కలెక్టరు సందర్శించరు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు తయారు చేసే అందించాలని పాఠశాల పున ప్రారంభం అయ్యే లోపు ఏకరూప దుస్తులు తయారు చేసే పాఠశాల ప్రారంభం ఆయన తర్వాత విద్యార్థులకు అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో తాహాసిల్దార్ లక్ష్మణ్ బాబు ఆర్ ఐ నాగరాజు. యాదగిరి సంబంధిత స్వశక్తి మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి.?

### ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్రె ప్రభాకర్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 తేదీన జరిగే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు, కవి అందేశ్రీనీ ఆహ్వానించడం దళితులకు గర్వించేదగ్గ విషయమని, ఎమ్మార్పీఎస్ తరఫున హర్షం వ్యక్తం చేస్తున్నాం,రాష్ట్ర సాధనలో మాదిగల పాత్ర కీలకమైనది, లాటి దెబ్బలు తిన్నది మాదిగలు జైలుపాల్ అయింది మాదిగలు రాష్ట్ర సాధనలో అమరులైన పోలీస్ కిష్టయ్య శ్రీకాంత్ చారి, యాదగిరి లాంటి కుటుంబలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రత్యేక రాష్ట్ర సాధనకై ఎంతోమంది పై కేసులు అయినాయి కాబట్టి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉద్యమంలో కేసులైన వారిని గుర్తించి వారికి 200 చ,గంజల ఇండ్ల స్థలం మరియు 5 ఎకరాల భూమి ఇయ్యాలి వారికి 5 వేల పింఛన్ ఇయజేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం,1947 ముందు స్వతంత్ర పోరాటం మనకు తెలువది కాని, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమము ఇదే స్వతంత్ర పోరాటం అనీ కవులు కళాకారులు కర్షకులు మేధావులు విద్యార్థులు ఉద్యోగలు, కులాలకు మతాలకు రాజకీయ పార్టీలకు అతీతంగా సకలజనుల సమ్మెలో పాల్గొన్నారు, రాత్రి అనగా, పగలనకా, తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి చిన్న పెద్దలు అందరూ పోరాడి ప్రత్యేక తెలంగాణను సాధించాం,కావున ప్రజా పాలన పత్రంలో అందులో వివరాలు అడిగారు మేము అభినందిస్తున్నాం కావున ఉద్యమకారులను గుర్తించి వారిని ఆదుకోవాల్సిందిగా కోరుతున్నాం.

## అనారోగ్యంతో మంచానబడ్డ కుటుంబ పెద్ద

### స్పందించిన ప్రజా ప్రతినిది

### చేయుతందించిన చందాయిపేట తాజామాజీ

### సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** దేవుడున్నాడో లేడో తెల్వదు. కానీ కన్పించే దైవం మరీ తలుపు తట్టి నేనున్నా అని ఓ అభాగ్య కుటుంబానికి బాసటగా నిలిచిన సంఘటనలు కోకొల్లలు. అందులో ఈఒక్కటి.మీముందుంచుతున్నాను. మెదక్ జిల్లా చెగుంట మండలం పెద్ద శివునూర్ గ్రామానికి చెందిన తలారి వెంకటేష్ ఇటీవల పేరాల్సిస్ సోకి మంచాన పడి లేవలేకుండా ఉన్నాడు.ఈ విషయం తెల్సుకున్న చందాయిపేట్ తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్,మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ తన ఉదారత చాటారు. తలారి వెంకటేష్ కుటుంబానికి అండగా నిలిచి తినడానికి బియ్యం, కిరాణా సామాను, ఆర్థిక సహాయం అందజేసి మానవీయ కోణంలో ఉదారత చాటారు. గత ఐదు ఆరు ఏళ్ల నుంచి చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ సర్పంచ్ బుడ్డా స్వర్ణలత భాగ్యరాజ్ తన ఉదారతం చాటుతూ నిరుపేద అమ్మాయిల వివాహానికి పుస్తే మట్టేలు, పెళ్లి చీర బట్టలు, బియ్యము అందజేయడం జరుగుతుంది.

అంతేకాకుండా నిరుపేద ఇళ్లలో ఎవరైనా మరణిస్తే దశదినకర్మకు ఆర్థిక సాయంతో పాటు తినడానికి బియ్యం అందజేసి వారి యొక్క మంచితనాన్ని చాతుతున్నారు. ఇంత చేస్తున్న బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ కుటుంబాన్ని పరిసర గ్రామాల ప్రజలు నిండు మనస్సు తో సర్పంచ్ దంపతులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని ప్రజలు దీవిస్తున్నారు. వారికి ప్రజల దీవెనే శ్రీరామరక్షగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అన్నం ఆంజనేయులు, ఆకుల కుమార్, తలారి అశోక్, బోల్లేబోయిన మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


## చాకరిమెట్ల ఆంజనేయ స్వామిని

# దర్శించుకున్న నీలం మధు.!!!



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** నర్సాపూర్ నియోజకవర్గంలో ఆధ్యాత్మికంగా ప్రసిద్ధి చెందిన చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి వారిని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్,మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, మదన్ రెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఇంచార్జ్ ఆవుల రాజీరెడ్డి తో కలిసి దర్శించుకున్నారు. శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి ఆదేశానుసారం ఆలయంలో నిర్వహించిన మహారుద్రం, సహస్ర శ్రీ సూక్తం, సహస్ర మన్యు సూక్తం,పురుష సూక్తం, లక్ష తమలార్చన, శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఈప్రత్యేక పూజలలో నీలం మధు పాల్గొని స్వామి వారి సేవలో పాల్గొన్నారు.అనంతరం నీలం మధు మాట్లాడుతూ చాకరిమెట్ల సహకార ఆంజనేయ స్వామి ఆశీస్సులతో మెదక్ పార్లమెంటు నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, కమల పుల్ సింగ్, మండల అధ్యక్షులు మల్లేష్, సుదర్శన్ గౌడ్, మాజీ ఎంపీపీ లాలిత, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ సరుకులతో కోట్ల రూపాయలు గడిస్తున్న. కిరాణా దుకాణ వ్యాపారులు.



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని పట్టణంలోని సామాన్య ప్రజలకు కావలసిన నిత్యవసర సరుకులు అమ్ముకుంటూ వివిధ రూపాలలో నకిలీ సర్కులతోటి కోట్లు రూపాయలు గడిస్తుంటూ కోట్లకు పడగలెత్తుతున్నారు . పేద ప్రజల సొమ్మును దురాశతో ఎండకు ఎండి వానకు తడిసి రెక్క ఆడితేనే డొక్కా నిండని పేద ప్రజలు సొమ్మును నిత్యము దోచుకుంటూ వారి జీవనోపాధి కొరకై వారు బతకడానికి రోజువారిగా దుకాణాలకు వచ్చి సరుకులను తీసుకొని వెళ్లి అనారోగ్యం పాలవుతున్నారు. ఈ ప్రజాస్వామ్య దేశంలో కల్తీ సర్కుల దోపిడిని అరికట్టడానికి ఎన్నో చట్టాలు రూపొందించడం జరిగింది. సామాన్లు అన్నీ కల్తీవే ఈ కల్తివి అధిక ధరలకు అమ్మి పేద ప్రజలను. నిత్యం అనారోగ్యాలకు గురి చేస్తున్నారు. ఈ దోపిడీ అంతం కావడానికి ఎన్ని రోజులు పడుతుంది పేద ప్రజలు సంపాదించిన సంపాదనలో ఎక్కువ నిత్యవసర సరుకులకే వినియోగిస్తున్నారు దీనిని కిరాణా యజమానులు సొమ్ము చేసుకొని కోట్లకు పడగలెత్తుతున్నారు దీనిపై అధికారులు చర్యలు గైకొనాలని ప్రజలు కోరుతున్నారు దీనిపై కిరాణా యజమానులు కల్తీ లేని సామాన్లు ఇకనుండైన అమ్మాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అధికారులు స్పందించకుంటే కలెక్టర్కు పై ఆఫీసర్లకు మంత్రికి ఫిర్యాదు చేయాల్సి ఉంటుందని పేద ప్రజలు వాపోతున్నారు.

## నిజాంపేట్ సర్వేనెంబర్ 334లో... తూతూ మంత్రంగా బేస్‌మెంట్‌ల కూల్చివేతలు



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని సర్వేనెంబర్ 334, 344లలో గల ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మిస్తున్న గదులు, బేస్‌మెంట్ నిర్మాణాలను బుధవారం బాచుపల్లి



మండల రెవెన్యూ అధికారులు జేసీబీలతో కూల్చివేతలు చేపట్టారు. సర్వేనెంబర్ 334లో 5 బేస్‌మెంట్‌లను అదేవిధంగా సర్వేనెంబర్ 344లో 4 రూమ్‌లు, 3 బేస్‌మెంట్‌లను కూల్చివేసినట్లు ఆర్ఐ కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ భూముల్లో ఎవరైనా కబ్జాలకు పాల్పడినా, అక్రమంగా నిర్మాణాలు చేపట్టినా కూల్చివేతలు తప్పవని, కబ్జాదారులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆర్ఐ కవిత హెచ్చరించారు. ఈ కూల్చివేతల్లో ఆర్ఐతో పాటు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు. కాగా సర్వేనెంబర్ 334లో రెవెన్యూ అధికారులు కేవలం బేస్‌మెంట్‌లను మాత్రమే తొలగించి చేతులు దులుపుకున్నారు తప్ప కొత్తగా వెలిసిన గదులను తొలగించకుండా రెవెన్యూ అధికారులు పక్షపాతంగా వ్యవహరించడం పట్ల ఆంతర్యమేమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం చెరువులో ఈతకు వెళ్లిన పల్లె అభిషేక్ (20) అనే యువకుడి మృతదేహం లభ్యం అయ్యింది. మంగళవారం నాడు స్నేహితులతో కలిసి ఈతకు వెళ్ళిన అభిషేక్ గల్లంతయిన విషయం తెలిసిందే. జగిత్యాల పట్టణం వాణి నగర్ కు చెందిన అభిషేక్ డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. వేసవి సెలవులు కావడంతో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన అభిషేక్ ఆచూకి లభ్యం కాకపోవడంతో కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న జగిత్యాల ఫైర్ సిబ్బంది,రెస్క్యూ టీం చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు.పొద్దుపోయే వరకు ఫైర్, రెస్క్యూ టీం సభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు.అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. బుధవారం ఉదయం చెరువు నీటి పై అభిషేక్ మృతదేహం తేలడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. జగిత్యాల పట్టణానికి అనుకుని ఉన్న అంతర్గాం లింగం చెరువుకు నిత్యం వందల మంది సరదాగా ఈతకు వెళ్లడం జరుగుతుంది. స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన అభిషేక్ చెరువులో మృత్యువాత పడడం స్థానికులను కూడా తీవ్రంగా కలచివేస్తోంది. కాగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు జగిత్యాల పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పచ్చిరొట్ట ఎరువులకు ఫుల్ డిమాండ్

**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** వర్షాకాలం ఖరీఫ్ పంటలు సాగు చేసేందుకు రైతులు సమాయత్తం అవుతున్నారు. అందులో భాగంగా భూసారాన్ని పెంచేందుకు ఉపయోగపడే పచ్చిరొట్ట ఎరువులకు డిమాండ్ బాగా పెరిగింది.జగిత్యాల పట్టణంలోని బీట్ బజారు వద్ద గల ఆగ్రో సెంటర్ ముందు రైతులు పెద్ద ఎత్తున క్యూ కట్టారు. ఉదయం నుండి లైన్లలో ఉన్న రైతులు ఎండ వేడికి తాళలేక క్యూ లైన్స్‌లో పాస్ బుక్కులు, ఆధార్ కార్డులను ఉంచారు. అయితే పచ్చిరొట్ట విత్తనాల కొరకు ఈ సారి కొత్తగా ఏఓ సంతకం అడుగుతున్నారని, ఎన్ని చోట్లకు తిరగమంటారు అంటూ కొందరు రైతులు వ్యవసాయ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా విత్తనాలు సరిపడా ఉన్నాయని అగ్రికల్చర్ ఆఫీసర్లు చెబుతున్నప్పటికీ తండోప తండాలుగా రైతులు తరలివస్తున్నారు.

## 9 మంది హొటల్ నిర్వాహకులపై కేసులు నమోదు



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి సమయానికి మించి పలు హొటళ్లు, రెస్టారెంట్‌లు, పాన్‌షాపులు, టీషాపులు నిర్వహిస్తున్న 9 మంది నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు బాచుపల్లి సీఐ జె. ఉపేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి నడిపిస్తున్న గ్రీన్ బావార్చి హొటల్, మొమొ రెస్టారెంట్, బ్లూబెల్ రెస్టారెంట్, ఇబాకొ ఐస్‌క్రీమ్ పార్లర్, పలు టీషాపులు, పాన్ షాపుల నిర్వాహకులు మొత్తం 9 మందిపై కేసులు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి వ్యాపారలు కొనసాగిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ ఉపేందర్ హెచ్చరించారు.

## శ్రీశైలం దేవస్థానం ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



**శ్రీశైలం( ప్రశ్న న్యూస్)** లోకకల్యాణం కోసం దేవస్థానం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి (జ్వాలావీరభద్రస్వామివారికి) విశేషపూజలను నిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది.కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** లోక కల్యాణం కోసం దేవస్థానం సాక్షిగణపతిస్వామి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. వారికి సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. సిరిసంపదలు కలుగుతాయని, చెప్పబడుతోంది.కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

# ఉపాధి హామీ అక్రమార్కులపై వేటు

- ఉపాధి హామీలో నలుగురు సస్పెండ్ చేసిన
- తిరుపతి డ్రామా పీడీ సివి శ్రీనివాసు ప్రసాద్
- ఐదుగురికి షోకాజ్ నోటీసులు జారీ
- ఉపాధి హామీలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
- హెచ్చరించిన తిరుపతి డ్రామా పీడీ సి.వి .శ్రీనివాసు ప్రసాద





**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** ఉపాధి హామీ పథకంలో అవినీతి పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తిరుపతి డ్రామా పీడీ సివి శ్రీనివాసు ప్రసాద్ సిబ్బంది హెచ్చరించారు. ఓజిలి మండలం లోని ఆరిమేనుపాడు గ్రామంలో ఉపాధి హామీలో 7,02,000 రైతులకు వేయవలసిన నగదును పంచాయతీ అకౌంట్లోకి మార్చినట్లు గుర్తించి అక్రమాలకు పాల్పడిన నలుగురిని సస్పెండ్ చేస్తూ 5మంది కి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు తిరుపతి జిల్లా డ్రామా పీడీ సివి. శ్రీనివాసు ప్రసాద్ తెలిపారు. మండలంలో ఆరిమేనుపాడు గ్రామంలో జరిగిన ఉపాధి పనుల్లో 7 లక్షల 2 వేల రూపాయలు అగ్రికల్చర్ కు సంబంధించిన అమౌంట్ ను పంచాయతీ అకౌంట్లోకి మార్చినట్లు గుర్తించామని విచారణ అనంతరం టెక్నికల్ అసిస్టెంట్ మహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్లు పాండురంగ గుప్త, రెహమాన్ లను సస్పెండ్ చేస్తున్నట్లు అలాగే ఐదు మందికి షోకాజ్ నోటీసులు అందజేయడం జరిగిందని తిరుపతి జిల్లా డ్రామా పీడీ సివి శ్రీనివాసు ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హార్టికల్చర్ నగదును తనిఖీ చేయగా గ్రామపంచాయతీ అకౌంటుకు బదిలీ చేసినట్లుగా గుర్తించడం జరిగిందని జిల్లా లెవెల్ లో దానిమీద విచారణ చేయగా మండలంలోని అన్ని గ్రామాల్లో రైతుల అకౌంట్లో నగదు జమ చేయడం జరిగిందని ఒక ఆర్మెన్ పాడు గ్రామంలో మాత్రం నగదు ఫీల్డ్ అసిస్టెంట్ పేరు మీద నగదును బదిలీ చేయడం గుర్తించామని అందుకు బుధవారం ఆరిమేనుపాడు గ్రామంలోని సచివాలయంలో రైతులను సమావేశపరిచి మళ్లీ పంచాయతీ ఎకౌంటు ద్వారా మొత్తం వాటికి పనిష్మెంట్ ఇప్పించి ఈరోజు మొత్తం అమౌంట్ కూడా పంచాయతీ అకౌంట్ నుంచి రైతులు బ్యాంక్ ఖాతాలో వేసేటట్లు పంచాయతీ కార్యదర్శి ను ఆదేశించడం జరిగిందని దాని ప్రకారంగా రైతుల అకౌంట్లో నేరుగా వేసేటట్లుగా ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇది సిబ్బంది చేతివట్టంగా గుర్తించడం జరిగిందని దీనికి సంబంధించిన ఆరిమేనుపాడు ఫీల్డ్ అసిస్టెంట్ , టెక్నికల్ అసిస్టెంట్ మహేష్, అలాగే గతంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్ ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలోని,మండలంలోని, అన్ని గ్రామాల్లో నగదు బదిలీలు నేరుగా రైతుల అకౌంట్లోకి జమ చేయడం జరిగిందని ఎక్కడ అవినీతి జరగలేదని తెలిపారు. జిల్లాలోని ఎక్కడైనా ఉపాధి హామీ పథకంలో జరిగిన ఎలాంటి పనులకు సంబంధించి రైతులకు సంబంధించి రైతులకు, ఉపాధి సిబ్బందికి సంబంధించి ఉపాధి సిబ్బందికి, కాంట్రాక్టర్లకు సంబంధించి కాంట్రాక్టర్లకు వారి వారి అకౌంట్లోకి జమ చేయడం జరుగుతుందని అలాకాకుండా ఎవరైనా అవినీతికి పాల్పడి వేరే అకౌంట్ లోకి బదిలీ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మే ఉపాధి హామీ పథకంలో నేరుగా రైతులకే వారి అకౌంట్లోకి డబ్బులు పడేటట్లుగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అలాగే నేరుగా వారు అకౌంట్లో పడటం జరుగుతుందని ఆయన తెలిపారు. ఉపాధి పనులకు సంబంధించి, రైతులకు సంబంధించి నగదు రైతులకు, ప్రధానమంత్రి యోజన పథకంలో నేరుగా బెన్ఫిషర్ అకౌంట్ కు వీక్లీ అమౌంటు నేరుగా పడిపోవడం జరుగుతుందని, మరి ఏదైనా హార్టికల్చర్ కావచ్చు, టాయిలెట్స్ కావచ్చు, ఇతరత్రా మరి ఏదైనా ఇండివిజువల్ పొలం రైతులకు, అలాంటివన్నీ కూడా రైతుల అకౌంట్లోకి పడడం జరుగుతుందని నేరుగా రైతుల అకౌంట్లో పడడం జరుగుతుందని తెలిపారు. అది కాకుండా మరి ఏదైనా బిల్డింగ్స్ నిర్మాణంలో జరిగిన పర్పస్ వర్క్ కోసం ఆ నగదు ఆ వెండర్ పేరు మీద నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడితే అంతటివారినైనా ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ఉపాధి హామీలో చిన్న నీటి కుంటలు, పెద్ద నీటి కుంటలు, ఫారంపండ్లు, మామిడి మొక్కల పెంపకం, ట్రెంచ్ లు, ఏటవాలు ప్రాంతాల్లో కందకాల తవ్వకాలు, పశుగ్రాస పెంపకం లాంటి పనులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అవకాశం ఉన్న రైతులు, కూలీలు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి కోసం పొట్ట చేత పట్టుకుని నగరాలకు వలస వెళ్లే పరిస్థితి రానీయకుండా ప్రభుత్వం విరివిగా ప్రతి ఒక్క కూలీకి ఉపాధి హామీ పని కల్పిస్తూందని తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకే కూలి డబ్బులు ప్రభుత్వం నుండి బదిలీ చేయడం జరుగుతుందని చెప్పారు. దళారు లతో పనిలేకుండా కూలీల కష్టం కూలీలకే అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి హామీ సిబ్బంది కూలీలకు నిబంధనల మేరకు తగిన వసతులు కల్పించాలని, అదేవిధంగా పనులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎలాంటి అవకతవకలు జరిగినా, తాము గుర్తించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ వంద శాతం ఇరుక్కుంటారు: జీవన్ రెడ్డి



**జగిత్యాల (ప్రశ్న న్యూస్)** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వంద శాతం ఇరుక్కుంటారని ఎమ్మెల్సీ, నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి జోస్యం చెప్పారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో బుధవారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో.. కేసీఆర్ చేసిన తప్పులు దారుణంగా ఉన్నాయని విమర్శించారు.

### మత విద్వేషాలు రెచ్చగొట్టేలా..

కేసీఆర్ అధికారం శాశ్వతం అని అనుకున్నారని, ఫోన్ ట్యాపింగ్ కేసుపై కేంద్రం విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రధాని పదవిలో ఉండి సమాజాన్ని తప్పుదోవ పట్టించేలా మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని జీవన్ రెడ్డి ఆరోపించారు. ఆర్థిక వెనుకబాటుతనం ఆధారంగా 103 రాజ్యాంగ సవరణ ద్వారా ఈడబ్ల్యూఎస్ లో సామాజికంగా వెనుకబడిన కులాలు తొలగించాలన్నారు.

# బీరయ్యా కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం



**రాయికల్ (ప్రశ్న న్యూస్ )** రాయికల్ మండల కురుమ పల్లి గ్రామంలో బీరయ్యా కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం మరియు మహంకాళి దేవి బోనాల జాతర కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు. ఈ కార్యక్రమంలో పాక్స్ ఛైర్మెన్ రాజలింగం, ఎంపీటీసీ మోర విజయ లక్ష్మి వెంకటేష్,మాజీ %ఖుఎఎ% వైస్ ఛైర్మెన్ బర్కం మల్లేష్,కౌన్సిలర్ కోరే గంగ మల్లు, మాజీ సర్పంచ్ రాజు తెరాస ,నాయకులు కురుమ సంఘం పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మిన ప్రతి విత్తనాలకు రసీదులు కచ్చితంగా ఇవ్వాలి

## - ఫర్టిలైజర్ దుకాణదారులతో ఏడిఏ ప్రదీప్ కుమార్



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండలంలో ఫర్టిలైజర్, విత్తనాల దుకాణాల డీలర్లతో ఏ డి ఏ ప్రదీప్ కుమార్ డీలర్ల సమావేశం నిర్వహించారు.ధర్పల్లి మండలం లో ఉన్న ప్రతి ఫర్టిలైజర్ దుకాణదారులతో ధర్పల్లి రైతు వేదికలో సమావేశం ఏర్పాటు చేసిన ఏవో వెంకటేష్, ఏ డి ఏ ప్రదీప్ కుమార్ ల తో కలిసి వారికి సూచనలు చేశారు ఏ విత్తనాలైనా కంపెనీల అనుమతి ఉన్న విత్తనాలు మాత్రమే అమ్మాలి నకిలీ విత్తనాలు ఓపెన్ గా ఉన్న విత్తనాలు అమ్మదని వారికి సూచించారు. రైతులు కొన్న విత్తనాల, కు గాని మందులు గాని కొంటె రసీదును కచ్చితంగా అడగాలి వారు అడగకుంన్నా డీలర్లు మీరు కచ్చితంగా రసీదు మైంటైన్ చేయాలన్నారు, పంట పూర్తయ్యేంత వరకు సంచులకు ట్యాగులు ఉంటాయి సంచులు కూడా దాచి ఉంచాలి. నకిలీ విత్తనంఅని తేలితే ఆ విత్తనా కంపెనీని అడగొచ్చు రసీదు లేకపోతే సాక్ష్యం ఉండదు కావున జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు రసీదులను జాగ్రత్తగా పెట్టుకుంటే బాగుంటుందని వాటితో రైతులకు ఏమైనా నష్టం జరిగితే ఆ రసీదులు అవసరపడతాయి. ఈ కార్యక్రమంలో ఏడీఏ ప్రదీప్ కుమార్, ఏవో వెంకటేష్, ఏఈఓలు లక్ష్మీ ప్రసన్న, స్నేహలత, లావణ్య, సొసైటీల సీఈఓ లు సంతోష్ రెడ్డి, గంగ నరసయ్య, ప్రవీణ్, ఇంకా డీలర్ లు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ఏర్పాట్లను సమీక్షించిన సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్

అమరావతి మే 29: రాష్ట్రంలో వచ్చే నెల 4 వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ముందస్తు ఏర్పాట్లను న్యూ ఢిల్లీ నిర్వచన్ సదన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ సమీక్షించారు. . భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి, త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాల ప్రకటనకు, శాంతి భద్రతల పరిరక్షణకు నియోజకవర్గాల వారీగా ఇప్పటివరకు చేసిన ఏర్పాట్లను, తీసుకుంట్టున్న చర్యలను ఈ సమావేశంలో ఆయన సమీక్షిస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా, స్టేట్ పోలీస్ నోడల్ ఆఫీసర్, అడిషనల్ డీజీ ఎస్. బాగ్చీ , అదనపు సీఈఓ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ తోపాటు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ఆర్వోలు / జిల్లా ఎన్నికల అధికారులు మరియు పోలీస్ కమిషనర్లు / ఎస్పీలు వారి నియోజకవర్గాల నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు ఒక న్యాయం, అగ్రవర్ణాలకు ఒక న్యాయమా?

## - పగిడిపల్లి కారుణ్య మృతిపై సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించాలి - పి డి యస్ యూ రాష్ట్ర కార్యదర్శి నామాల ఆజాద్



అణగారిన వర్గాలకు చెందిన ఒక ఆడబిడ్డ అనుమానాస్పదంగా మరణిస్తే ప్రభుత్వ యంత్రాంగం తమకేమీ పట్టనట్లుగా ఉండడం శోచనీయమని,అగ్రవర్ణాలకు ఏదైనా అన్యాయం జరిగితే నిందితులను ఎన్కౌంటర్లు చేసారని మరి కారుణ్య మృతిపై ఎందుకు సరైన విచారణ కూడా జరగడంలేదని ,అణగారిన వర్గాలకు ఒక న్యాయం,అగ్రవర్ణాలకు ఒక న్యాయమా అని పి డి యస్ యూ రాష్ట్ర కార్యదర్శి నామాల ఆజాద్, పి డి యస్ యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా మహాజన సోషలిస్ట్ పార్టీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు లత ప్రశ్నించారు. బుధవారం సీపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శి శివ ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ భద్రాచలంలో మారుతీ మెడికల్ కళాశాలలో మే 23వ తేదీన అనుమానాస్పదంగా మృతి చెందిన కారుణ్య మరణం పట్ల అనేక అనుమానాలకు తావిస్తుందని, కారుణ్య హత్య పక్కా ప్లాన్ ప్రకారమే జరిగిందని దీనికి మారుతి కళాశాల యాజమాన్యమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.భద్రాచలం పట్టణం మారుతీ మెడికల్ కళాశాలలో గడిచిన 10 యేండ్ల కాలంలో దళిత ఆదివాసి కుటుంబాలకు చెందిన విద్యార్థినిలు లైంగిక వేధింపులు, అత్యాచారాలకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతూ అత్యాచారాలకు గురవుతున్నారు అని వారు ఆరోపించారు. మారుతి కళాశాలలో గతంలో జరిగిన మరణాల పట్ల కళాశాల సిబ్బంది,యాజమాన్య పాత్ర పై అనేక అనుమానాలు ఉన్నా సమగ్ర విచారణ జరగక పోవడంతో ఈ నిర్లక్ష్యపు కారణాలవల్ల నేడు విద్యార్థిని కారుణ్య మృతికి బలమైన కారణాలు అయ్యాయని వారు తెలిపారు. గతంలో మాదిరిగానే కారుణ్య మృతి రహస్యాలను కూడా బయటకు పొక్కకుండా కళాశాల యాజమాన్యం తమకు ఉన్న ఆర్థిక రాజకీయ అంగ బలాన్ని ఆసరాగా చేసుకుని కారుణ్య మృతిని పలు విధాలుగా తప్పు దోవ పట్టించేందుకు తీవ్ర ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే భద్రాచలం పట్టణం నడి ఒడ్డున మా బిడ్డ మృతికి మారుతి కళాశాల యాజమాన్యమే కారణం అని కారుణ్య తల్లిదండ్రులు, బంధువులు తీవ్ర ఆవేదనకు లోనై మాకు న్యాయం చేయండి అని వేడుకున్న వారిని తప్పుడు మార్గంలో వారికి డబ్బు ఎరవేసి వారి నోరును కట్టివేశారని తెలిపారు. మీడియా సాక్షిగా వారు మా బిడ్డ మరణానికి మారుతి కళాశాల యాజమాన్యమే అని పలు రకాల వీడియోలు మన ముందు ఉన్నప్పటికీ రాత్రికి రాత్రే బాధితులతో తప్పుడు సాక్షాలను సృష్టించి బయటి సమాజానికి రాతపూర్వకంగా వారి బిడ్డ మరణానికి కళాశాల యాజమాన్యానికి ఏమి సంబంధం లేదని చెప్పించిన తీరు తీవ్ర ఆవేదన కలిగిస్తుందని వారు తెలిపారు. బాధిత కుటుంబం క్రిస్టియన్ మతానికి సంబంధించిన వారని, వారి సాంప్రదాయం ప్రకారం మృతదేహాన్ని బాక్స్ లో పెట్టి పూడ్చి పెట్టాలి కాని భవిష్యత్తులో ఎటువంటి సాక్షాధారాలు లభించకుండా డెడ్ బాడీని మారుతి కళాశాల ఒత్తిడి మేరకు మంటల్లో దహనం చేశారని తెలిపారు. బాధిత కుటుంబం తో రహస్య ఒప్పందాలు చేసుకొని వారిని బయటికి రానియకుండా చేసినా జరిగిన సంఘటన అత్యంత దారుణమైనదని భవిష్యత్తులో మరొక విద్యార్థి ఇటువంటి ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కోకుండా చర్యలు చేపట్టే విధంగా ఉండడం కోసమే పి డి ఎస్ యు,దళిత సంఘాలు కారుణ్య మృతిపై సమగ్ర విచారణ చేపట్టి నేరస్తులను శిక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాలు, దళిత సంఘాలు చేసే న్యాయ పోరాటానికి భద్రాచలం పట్టణ ప్రముఖులు,ప్రజాసామిక వాదులు, మేధావులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ నాయకులు శివాజీ ,ఏజెన్సీ దళిత శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్, అనుసూచిత్ జాతి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను,కొంచర్ల కుమారి, గద్దల కృష్ణవేణి,ఎస్కే సల్మా, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు మాదిగ,పింగళి నాగరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మా.. చల్లగా చూడమ్మ..

## - ఘనంగా గంగమ్మ తల్లి బోనాలు
## - బోనం ఎత్తుకున్న మున్సిపల్ ఛైర్పర్సన్ ఆడువాల జ్యోతి

**జగిత్యాల :** గంగమ్మా తల్లి చల్లగా చూడమ్మ అని గంగమ్మ తల్లి ని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల –జ్యోతి లక్ష్మణ్ వేడుకున్నారు..

జిల్లా కేంద్రంలో బుధవారం గంగమ్మ తల్లి బోనాల కార్యక్రమాన్ని ప్రత్యేక భక్తిశ్రద్ధలతో వండి కోరిన మొక్కులు తీర్చే కొంగు బంగారమైన గంగమ్మ తల్లికి జగిత్యాల పట్టణ పురవీధుల్లో ర్యాలీగా వెళ్లి బోనం సమర్పించారు.పట్టణంలోని వాణీ నగర్, బీట్ బజార్, తులసీ నగర్ ప్రాంతాల నుంచి గంగపుత్ర సంఘం మహిళల ఆధ్వర్యంలో ఇంటికో బోనం నెత్తిన ఎత్తుకుని ఘనంగా గంగమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ మహిళలతో ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. డీజే పాటు, డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లిన మహిళలు గంగమ్మ తల్లి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. బోనాల జాతర కార్యక్రమంలో అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖంతోషాలతో ఆనందంగా ఉండాలని వర్షాలు సంవృద్ధిగా కురువలని గంగమ్మ తల్లి నీ కోరుకున్నారు. గంగపుత్రుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# చట్ట వ్యతిరేక శక్తులపై కఠిన చర్యలు

**కనిగిరి :** సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకాశం జిల్లా ఎస్పీ గరుఢ్ సుమిత్ సునీల్ హెచ్చరించారు. ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణంలోని పవిత్ర ఫంక్షన్ హాల్ నందు ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, కౌంటింగ్ ఏజెంట్లతో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ తదుపరి పరిణామాలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మూడంచల భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద కానీ, కౌంటింగ్ జరిగేటప్పుడు ఇతర ప్రాంతాల్లో కానీ ఎటువంటి అల్లర్లు జరిగిన చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టింగులు పెట్టవద్దని, గొడవలకు, అల్లర్లకు ఆస్కారం ఉండే ఎటువంటి చర్యల నైనా ఉపేక్షించమన్నారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ సజావుగా ముగిసే విధంగా రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు.

# సీతక్కకు లైన్ క్లియర్...

**వరంగల్ :** ర్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణ పీసీసీ అధ్యక్షులుగా ఎవరిని నియమిస్తారు అనేది కాంగ్రెస్ వర్గాలలో టెన్షన్ కలిగిస్తోంది. ఇప్పటికీ ఈ సీటు తనకే ఇవ్వాలని భట్టి విక్రమార్క పట్టుబడుతున్న నేపథ్యంలో మరికొందరు సీనియర్ నేతల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. అయితే సీఎం రేవంత్ రెడ్డి వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ పేరు సైతం తెరమీదకు వచ్చింది. ఇప్పటికే సీఎం స్థానం ఓసీ, డిప్యూటీ సీఎం, స్పీకర్ లు ఎస్సీలకు చెందినవారు కాగాఈ సారి పీసీసీ అధ్యక్షుడిగా బీసీకి చెందిన అభ్యర్థిని ఎంచుకోవాలని పార్టీలో ఒత్తిడి పెరిగిపోతుండగా అనూహ్యంగా సీతక్క పేరు తెరపైకి వచ్చింది. ఆదివాసి మహిళకు పార్టీ పగ్గాలు ఇస్తే బాగుంటుందని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఎందుకంటే బీసీ వర్గాల నుంచి మరొకరి పేరు కూడా వినిపిస్తోంది. అలాగే అద్దంకి దయాకర్, జగ్గారెడ్డి, మధు యాష్కి తదితర సీనియర్లంతా పీసీసీ పీఠం కోసం పట్టుబడుతుండగా?సీఎం రేవంత్ టీమ్ కు చెందిన ములుగు సీతక్కకి పీసీసీ ఇస్తే బాగుంటుందని అంతా అనుకుంటున్నారు. అయితే ఈ మేరకు సీతక్కకు అధిష్టానం నుంచి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు సమాచారం. ఇక అధిష్టానం లాంఛనంగా సీతక్క పేరు ప్రకటించడమే తరువాయి.మహిళకు పీసీసీ పగ్గాలు అప్పగిస్తే పార్టీకి సానుకూలత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పీసీసీ పదవి కోసం పోటీ పడుతున్న ఇతర నేతలు సైతం సీతక్క అనగానే ఏకాభిప్రాయానికి వస్తారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఎందుకంటే సీతక్కపై అందరికీ సదభిప్రాయమే ఉంది. పార్టీ కోసం ఆమె కష్టపడి పనిచేస్తారనే నమ్మకం ప్రతి ఒక్కరిలోనూ ఉన్నాయి. సీతక్కకు పార్టీ పగ్గాలు అప్పగించడం ద్వారా ఎస్టీ సామాజిక వర్గం ఆదరణ పొందడమేగాకుండా, మహిళల నుంచి కూడా పార్టీకి సానుకూలత ఉంటుందని కాంగ్రెస్ పార్టీ లెక్కలు వేసుకుంటోంది. పైగా పీసీసీ చీఫ్ గా పదవి ఇవ్వడం ద్వారా తెలంగాణ కాంగ్రెస్ కు తొలి ఆదివాసి మహిళగా గుర్తింపు ను ఇచ్చినట్లవుతుందని అధిష్టానం కూడా భావిస్తున్నట్లు సమాచారం. . ఆమెకు పీసీసీ పగ్గాలు అప్పగిస్తే ఎవరి నుంచి వ్యతిరేకత రాదని కొందరి వాదన. అందుకే సీతక్క పేరును కాంగ్రెస్ పరిశీలిస్తుందని గాంధీ భవన్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.సీతక్క. ఈ పేరు రెండు తెలుగురాష్ట్రాలలోనూ సుపరిచితమే. ఈమె అసలు పేరు ధనసరి అనసూయ సీతక్క. కానీ సీతక్కగానే ఆమె చిరపరిచితురాలు. పొలిటికల్ సైన్స్‌లో ఆమె ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ చేశారు. సీతక్క తల్లిదండ్రులు సమ్మయ్య, సమ్మక్క. సీతక్కకు ఒక కుమారుడు ఉన్నారు. పేరు సూర్య. గతంలో జనశక్తి గ్రూపులో దళసభ్యురాలుగా ఉన్న ఆమె, తను ప్రేమించిన శ్రీరాములునే పెళ్ళి చేసుకున్నారు. కానీ తరువాత విడిపోయారు. ఏ మార్పు కోసం తాను అడవి బాట పట్టానో, అడవిని వీడాకా కూడా తన లైను మార్చుకోలేదని ఆమె చెప్తుంటారు.అనసూయ మావోయిస్ట్ పార్టీలో చేరినప్పుడు పదో తరగతి చదువుతున్నారు. సుమారు రెండు దశాబ్దాల పాటు మావోయిస్ట్ పార్టీలో పనిచేసిన సీతక్క తరువాత జనజీవన స్రవంతిలోకి వచ్చారు. న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసేందుకు లా కూడా చదివారు.సీతక్క తెలుగుదేశం పార్టీ తరపున 2004లో ములుగు నుంచి పోటీ చేశారు. కానీ కాంగ్రెస్ అభ్యర్థి పోడెం వీరయ్య చేతిలో ఓడిపోయారు. తరువాత 2009లో వీరయ్యపైనే గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2014 ఎన్నికల్లో టీడీపీ తరపునే పోటీ చేశారు. కానీ టీఆర్ఎస్ అభ్యర్థి చందూలాల్ చేతిలో ఓటమిపాలయ్యారు. 2018లో సీతక్క కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018, 2023 ములుగు నుంచే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. సీతక్క నిరాండబరత, సామాన్యుల్లో సామాన్యురాలిగా కలిసిపోయే స్వభావమే ఆమెకు ప్రత్యేకతను తీసుకువచ్చిందంటారు రాజకీయ విశ్లేషకులు.అయితే, పార్టీ పగ్గాలను సీతక్క చేపట్టేందుకు అంగీకరిస్తుందా..? అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ పీసీసీగా ఒప్పుకుంటే మంత్రి పదవిలో కొనసాగుతారా? లేక రాజీనామా చేస్తారా అని చర్చలు జరుగుతున్నాయి.

# టెక్నాలజీకి గ్లోబల్ డెస్టినేషన్

**హైదరాబాద్ :** టెక్నాలజీకి గ్లోబల్ డెస్టినేషన్ మన హైదరాబాద్.. ఇప్పుడింత ఎలివేషన్ ఎందుకంటే.. ప్రపంచ వ్యాప్తంగా సాఫ్ట్‌వేర్ కొలువులు చేసే వారి మెడపై కత్తి వేలాడుతుంటే.. మన భాగ్యనగరం మాత్రం.. కొత్తవారిని రిక్రూట్ చేసుకోవడంలో దుమ్ము రేపింది..ప్రస్తుతం ఐటీ రంగంపై జరుగుతున్న ప్రచారం ఏంటి? ఐటీ రంగం పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ప్రతి కంపెనీలో ఉద్యోగాలను తొలగిస్తున్నారు. రిక్రూట్ చేసుకునే కంపెనీలు కూడా చాలా ఆచి తూచి చేపడుతున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితి.. ఇండియాలో అయితే జాబ్ రిక్రూట్‌మెంట్స్ ఏకంగా 4 శాతం తగ్గాయి. బట్.. మన హైదరాబాద్ సిట్యువేషన్ కంప్లీట్ రివర్స్.. ఐటీ జాబ్స్ హైరింగ్‌లో దూసుకుపోతుంది. ఇండియా సిలికాన్ వ్యాలీగా పిలిచే బెంగళూరు కంటే ముందుంది. 2023 ఏప్రిల్ నుంచి 2024 మధ్య కాలంలో హైదరాబాద్ ఐటీ ఉద్యోగాల పోస్టింగ్స్ .. 41.5 శాతం పెరిగింది? అదే బెంగళూరులో కేవలం 24 శాతం మాత్రమే..ఐటీ ఉద్యోగాలు ఆశించే వారికి ఈ రెండు నగరాలే హైలైట్‌గా కనిపిస్తున్నాయిజాబ్ మ్యాచింగ్,జాబ్ హైరింగ్ సంస్థ ఇండీడ్.. 2023 ఏప్రిల్ నుంచి 2024 ఏప్రిల్ మధ్య కాలంలో జాబ్ పోస్టింగ్స్ అండ్ జాబ్ క్లిక్స్ నుంచి ఈ డేటాను కలెక్ట్ చేసి అనలైజ్ చేస్తే ఈ వివరాలు తెలిశాయి.. అంతేకాదు హైదరాబాద్‌లో ఇంపార్టెంట్స్ ఇచ్చేవారి సంఖ్య ఏకంగా 161 శాతం పెరగగా.. బెంగళూరుపై ఇంట్రెస్ట్ చూపేవారి సంఖ్యలో 80 శాతం పెరిగింది. ఈ ట్రెండ్‌ను చూస్తే హైదరాబాద్ టెక్ ఎకో సిస్టమ్ ఎదుగుతుందని క్లియర్ కట్‌గా అర్థమవుతోంది.మరి హైదరాబాద్‌లోనే ఎందుకు రిక్రూట్‌మెంట్స్ ఎందుకు పెరుగుతున్నాయి? దీనికి మూడు రిజన్స్ ఉన్నాయి.. ఫస్ట్ రిజన్.. వర్ల్డ్ క్లాస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్.. యస్.. హైదరాబాద్‌లో ఒక్కసారి టూర్ వేసిన వారికి ఇది ఈజీగా అర్థమవుతోంది.. మల్టీ నేషనల్ కంపెనీలకు కావాల్సిన అన్ని వసతులు మన హైదరాబాద్‌లో వడ్డించిన విస్తరిలాగా అందుబాటులో ఉంటాయనడంలో ఎలాంటి డౌట్స్ లేవు.. సెకండ్ రిజన్.. హైల్లీ స్కిల్‌డ్ టాలెంట్ అందుబాటులో ఉండటం. తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రెస్టేజీయస్ ఇన్‌స్టిట్యూట్స్ ఉన్నాయి మనకు.. ఇక్కడి నుంచి సూపర్ టాలెంట్‌తో పాటు.. హైల్లీ స్కిల్‌డ్ స్టూడెంట్స్‌ను హైర్ చేసుకుంటున్నారు రిక్రూటర్స్.. దీంతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న వారందరి చూపు హైదరాబాద్‌వైపే ఉండటం కూడా మరో రీజన్.. ఇక థర్డ్ రీజన్.. ఫుల్‌గా సపోర్ట్ చేసే గవర్నమెంట్.. హైదరాబాద్‌లో కంపెనీ పెట్టాలని ఎవరైనా అనుకుంటే చాలు సింగిల్ విండో పద్ధతిలో పర్మిషన్స్ దొరకుతాయి.. ఇది కూడా హైదరాబాద్‌లో కంపెనీలను ఎస్టాబ్లిష్ చేసేందుకు ఓఔఅలను అట్రాక్ట్ చేస్తోంది.రిక్రూట్‌మెంట్స్ పెరుగుతున్నాయి ఓకే.. బట్ ఏఏ టెక్నాలజీకి సంబంధించి రిక్రూట్ చేసుకుంటున్నారు..? ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న టాప్ ఫైవ్ టెక్నాలజీలు ఏంటి? ఈ డిటెయిల్స్ ఓ సారి చూద్దాం.. అనాలసిస్ స్కిల్స్.. 5.51 పర్సెంట్.. అజైల్ 5.39 పర్సెంట్.. ంఖఎ.. 4.5 పర్సెంట్ జావా స్క్రిప్ట్.. 4 పర్సెంట్ ాఖిఒ.. 4 పర్సెంట్.. సో సాఫ్ట్‌వేర్ రంగంలో సెటిల్ అవ్వాలనుకుంటున్న వాళ్లు వీటిపై కాస్త ఫోకస్ చేయండి.. ఇంకా బాగా సెటిల్ అవ్వాలనుకుంటున్న వాళ్లు ఏఐ టెక్నాలజీలపై ఫోకస్ చేస్తే.. భారీ జీతాలతో ఉద్యోగాలు సంపాదించవచ్చని చెబుతున్నారు ఐటీ ఎక్స్‌పర్ట్స్..ఇప్పుడు హైదరాబాద్ మరో అడుగు ముందుకు వేయబోతుంది. హైటెక్ సిటీ తరహాలో మరో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ సిటీని ఏర్పాటు చేయాలని గవర్నమెంట్ డిసైడ్ అయ్యింది. ఔటర్ రింగ్ రోడ్డుకు ప్యారలల్‌గా 200 ఎకరాల భూమిని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ అధికారులు ఇప్పటికే గుర్తించారు. 2030 వరకు ఏఐ మార్కెట్‌లో 37.3 పర్సెంట్ వృద్ధి రేటుతో విస్తరిస్తుందని అంచనాలు ఉన్నాయి. అత్యాధునిక సాంకేతికత, పరిశోధనా కేంద్రాలు,విద్యాసంస్థలు ఇందులో భాగం కానున్నాయి. ఈ సిటీలో ఇంక్యుబేటర్‌లు, స్టార్ట్–అప్‌లు, కార్పొరేట్‌ల కోసం గ్రేడ్ ఏ ఆఫీస్ స్పేస్ ఇలా అన్ని అందుబాటులో ఉంచాలని చూస్తున్నారు. ఓవరాల్‌గా గోల్ ఏంటంటే? హైదరాబాద్‌ను ఏఐ క్యాపిటల్‌గా చేయడం. సో భాగ్యనగరం చారిత్రక నగరంగా ఎంత ప్రాముఖ్యత సంపాదించుకుందో హైదరాబాద్‌గా గ్లోబల్ డెస్టినేషన్‌గా అంతే పేరు సంపాదించుకోంది..

# నిబంధనలు పాటించండి

**హైదరాబాద్ :** ఒకప్పుడు హీరోగా అలరించి ఇప్పుడు విలన్ పాత్రలతో మెప్పిస్తున్న నటుడు జగపతి బాబు. కథానాయికుడిగా అనేక చిత్రాలతో ఫ్యామిలీ అడియన్స్?కు దగ్గరయ్యారు. గతంలో అనేక సూపర్ హిట్ చిత్రాలతో స్టార్ డమ్ అందుకున్న ఆయన కొన్నాళ్లపాటు సినిమాలకు దూరంగా ఉన్నారు. ఆ తర్వాత లెజెండ్ సినిమాతో సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేశారు.

హీరోగా కనిపించిన జగపతి బాబు ఆ తర్వాత విలన్ పాత్రలో అదరగొట్టేశారు. ఇప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్టుగా బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో దూసుకుపోతున్నాడు. ప్రస్తుతం చేతినిండా సినిమాలతో టాలీవుడ్ ఇండస్ట్రీలో బిజీగా ఉన్నారు. ఇటీవల బ్లాక్ బస్టర్ హిట్ అయిన సలార్ మూవీలో కనిపించిన జగపతి బాబు? ఇప్పుడు సలార్ 2 ప్రాజెక్టులోనూ కనిపించనున్నాడు. ఇదిలా ఉంటే అటు వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఆయన.. ఇటు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటున్నారు.రోజూ ఏదోక పోస్ట్ చేస్తూ అభిమానులతో టచ్?లో ఉంటున్నాడు. తాజాగా జగపతి బాబు రియల్ ఎస్టేట్ విషయంలో మోసం చేశారంటూ ఓ వీడియోను తన ఇన్ స్టా స్టోరీలో షేర్ చేశారు. అందులో ఆయన మాట్లాడుతూ.. "ఇటీవల రియల్ ఎస్టేట్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కూడా ఈ విషయంలో హెచ్చరించారు. ఇటీవల నేను ఓ రియల్ ఎస్టేట్ యాడ్ లో నటించాను. నన్ను కూడా వాళ్లు మోసం చేశారు. వాళ్లు ఎవరనేది త్వరలోనే చెప్తాను.

ల్యాండ్ కొనేటప్పుడు రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) నిబంధనలు తప్పనిసరిగా తెలుసుకొని జాగ్రత్తపడండి. ఎవరి ట్రాప్ లో పడొద్దు" అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం జగపతి బాబు షేర్ చేసిన వీడియో నెట్టింట వైరలవుతుంది.తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో అనేక చిత్రాల్లో నటించిన జగపతి బాబుకు ఫ్యామిలీ అడియన్స్ ఫాలోయింగ్ ఎక్కువగా ఉంటుంది. అప్పట్లో కుటుంబకథా చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. చివరగా గుంటూరు కారం సినిమాలో కనిపించిన జగపతి బాబు.. ఇప్పుడు మాస్ మాహారాజా రవితేజ నటిస్తున్న మిస్టర్ బచ్చన్ సినిమాలో నటిస్తున్నాడు. ఈ చిత్రానికి హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. కొన్నిరోజులుగా ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుంది.

# పాఠశాలలు లేని గ్రామాలు 265

**నల్గొండ :** రాష్ట్రంలో 265 గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు లేవని విద్యాశాఖ అధికారులు లెక్కల ద్వారా తేలింది. పిల్లలు లేరనే కారణంతో గత ప్రభుత్వ హయాంలో మూతపడ్డ పాఠశాలలే ఇందులో ఎక్కువగా ఉన్నాయి. వీటిలో మెజార్టీ స్కూళ్లను తిరిగి ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. రాష్ట్రంలో నూతన పాఠశాలలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. ప్రతీ గ్రామ పంచాయతీలో తప్పకుండా ప్రభుత్వ పాఠశాల ఉండాలన్న సీఎం నిర్ణయం మేరకు ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.మేరకు అధికారులు రాష్ట్రంలో మూతపడ్డ పాఠశాలల వివరాలు సేకరించడంతో నిమగ్నమయ్యారు. దీనిలో భాగంగానే డిసెంబరులో విద్యాశాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశం సందర్భంగా నూతన పాఠశాలల ఏర్పాటుపై వివరాలు సేకరించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం విధితమే. ఏ ఒక్క బాలుడు గానీ, బాలిక గానీ చదువు కోసం ఇతర గ్రామాలకు వెళ్లే పరిస్థితి ఉండకూడదని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దీంతో గత నాలుగు నెలలుగా విద్యాశాఖ అధికారులు మూసివేసిన పాఠశాలల పునరుద్ధరణకు కసరత్తులు చేస్తున్నారు.రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలు ఉండగా, 265 గ్రామపంచాయతీల్లో పాఠశాలలు లేవని తేలింది. వీటిలో 206 గ్రామ పంచాయతీల్లో స్కూళ్లు అవసరమని అధికారులు గుర్తించారు. మరో 62 గ్రామాల్లో పిల్లలు లేకపోవడంతో స్కూళ్ల ఏర్పాటు అవసరం లేదని సర్కారుకు నివేదిక అందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పిల్లలు లేరనే కారణంతో పాఠశాలలను మూసివేస్తే.. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభించేందుకు మొగ్గుచూపడంపై పలు ఉపాధ్యాయ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అలాగే, మూతపడ్డ స్కూళ్లనూ రీఓపెన్ చేయించేందుకు సర్కారు ప్రణాళికలు రూపొందిస్తోంది.రాష్టంలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 24 కొత్త స్కూళ్లను ప్రారంభించనున్నారు. కరీంనగర్, యాదాద్రి భువనగిరి జిల్లాలో 21 చొప్పున, వరంగల్‌లో 16 కొత్త స్కూళ్లను ప్రారంభించనున్నారు. నిజామాబాద్ జిల్లాలో మొత్తం 14 పంచాయతీల్లో స్కూళ్లు లేవని, ఇందులో 11 గ్రామపంచాయతీల్లో కొత్త స్కూళ్లు అవసరం లేదని అధికారులు గుర్తించారు. వరంగల్ జిల్లాలో 24 జీపీల్లో స్కూళ్లు అందుబాటులో లేకపోగా, ఇందులో 12 గ్రామపంచాయతీల్లో అసలు కొత్త స్కూళ్లే అవసరం లేదని వెల్లడించారు.హైదరాబాద్, గద్వాల, మేడ్చల్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలు మినహా ప్రతి జిల్లాలోనూ ఒకటి ఆపై స్కూళ్లు మూతపడ్డాయి. గ్రామాల్లో కొత్త స్కూళ్లను ఎక్కడ ఏర్పాటు చేయాలనే దానిపై కూడా అధికారులు కసరత్తు చేస్తున్నారు. జూన్‌లో జరిగే బడిబాటలో భాగంగా ఆయా గ్రామ పంచాయతీల్లో పిల్లలను గుర్తించి, వారికి స్కూళ్లలో అడ్మిషన్లు ఇప్పించాలని భావిస్తున్నారు. అందుబాటులో ఉన్న టీచర్లనే కొత్త స్కూళ్లలో సర్దుబాటు చేయాలని యోచిస్తున్నారు.విద్యా శాఖపై సీఎం నిర్వహించిన సమీక్షలో భాగంగా గ్రామంలో పాఠశాల ఉండాలనే నిర్ణయంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పుడు వివరాలు సేకరిస్తున్నాం. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఎక్కడ పాఠశాల అవసరం? పిల్లల ఎన్ రోల్ తక్కువగా ఉండి.. ఉపాధ్యాయులు ఎక్కువగా ఉండి ఆ గ్రామానికి దగ్గరగా ఉంటే సదరు పాఠశాలలో ఆ ఉపాధ్యాయుడిని సర్దుబాటు చేసేలాగా కసరత్తు చేస్తున్నాం. ప్రస్తుతం 1748 పాఠశాలల్లో జీరో ఎన్ రోల్ వుంది.

## ఎస్పీ పేరిట నకిలీ ఫేస్ బుక్ ఖాతాలు

**సూర్యాపేట** ఎస్పీ సూర్యాపేట పేరుతో నకిలీ ఫేస్బుక్ ఖాతాలు బయటపడ్డాయి. నకిలీ ఖాతా నుంచి మెసేజ్లు, ఫ్రెండ్ రిక్వెస్టులు సైబర్ నేరగాళ్లు పంపుతున్నారు. ఎస్పీ సూర్యాపేట నుంచి వచ్చే మెసేజ్లకు ఎవ్వరూ స్పందించవద్దని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. ఎవరూ డబ్బులు పంపవద్దు. నకిలీ ఖాతాలను క్రియేట్ చేసిన వారిపైన చర్యలు తీసుకుంటామన్న అన్నారు.

## అమీనాబాద్‌లో క్షుద్ర పూజలు

**సూర్యాపేట** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం, అమీనాబాద్ గ్రామంలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. ఓ పాడుబడ్డ ఇంట్లో క్షుద్ర పూజలు చేస్తున్నట్లు గ్రామస్తులు గుర్తించారు. భయాందోళనలో అమీనాబాద్ గ్రామస్తులువున్నారు. ట్లో గుంతని తవ్వి, బొమ్మ ఆకారంలో చిత్రపటాన్ని వేసి క్షుద్ర పూజలు చేస్తున్న వైనం గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రంగంలో దిగిన పోలీసులుక్షుద్ర పూజలు చేస్తున్న ఐదుగురు వ్యక్తులును అదుపులోకి తీసుకున్నారు

## రెండు ట్రాక్టర్లు ఒక జెసిబి పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు

**బుర్గంపాడు** బూర్గంపాడు మండలం అడ్డరోడ్డు ప్రాంతంలో అటవీ ప్రాంతంలో మట్టి రవాణా కోసం వెళ్లిన రెండు ట్రాక్టర్లు ఒక జెసిబి ని స్థానిక ఫారెస్ట్ అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నరు. ఉన్నతాధికారులు నేడు విచారణ చేసి చర్యలు తీసుకోనున్నట్లు తెలుస్తుంది

## మావోయిస్టులకు మరో షాక్



**దంతేవాడ** మావోయిస్టులను మరో షాక్. 15 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్న పోలీసులు,పేలుడు పదార్థాలు మరియు ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. దంతెవాడ డిఎస్పి ఉన్నతి ఠాగూర్ నిందితులను విలేకరుల సమావేశంలో ప్రవేశపెట్టారు. పోలీసుల అదుపులో తీసుకున్న వారిలో ఏడుగురు మహిళలతో సహా 15 మంది అరెస్టు చేసారు.

## ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ చర్యలు

**– అధిక శబ్దం చేసే 86 ద్విచక్ర వాహన సైలెన్సర్లు ధ్వంసం**

**– జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**రాజన్న సిరిసిల్ల** ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానికిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడుతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా హెచ్చరించారు జిల్లాలో గత నెల రోజుల వ్యవధిలో నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అధిక శబ్దం చేసే 86 ద్విచక్ర వాహన సైలెన్సర్లను గుర్తించి,మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో మంగళవారం రోజున సిరిసిల్ల బై పాస్ ప్రాంతంలో ధ్వంసం చేసారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని,శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా తనీఖీలు చేపట్టడం జరిగింది.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తెలియజేయునది కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించుకోవాలి,ఎవరైన వాహనదారుడు సైలెన్సర్ మార్పు చేసి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నా వాహనాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వాహణలకు సైలెన్సర్ మార్పు చేసి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నా వారి సమాచారం సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్.ఐ 8712656441 ,వేములవాడ ట్రాఫిక్ ఎస్.ఐ 8712656440 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.జిల్లాలో నిబంధనలు విరుద్ధంగా వాహనాలకు సైరన్లు బిగిస్తే వాహనాలు సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ సైరన్లు బిగించిన 05 వాహనాలపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు.ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ రఘుపతి, ట్రాఫిక్ ఎస్.ఐ రమేష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 3.4. 5 తేదీల్లో మద్యం అమ్మకాలపై నిషేధం



ఎపి కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని డీజీపీ హరీశ్ గుప్తా వెల్లడించారు. జూన్ 3.4. 5 తేదీల్లో మద్యం అమ్మకాలను నిషేధించాలని అన్ని జిల్లాల అధికారులను ఆదేశించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని హోటల్స్, లాడ్జీలలో తనిఖీలు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలనూ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అప్రమత్తంగాఉండాలని సూచించారు.

## మాజీ మంత్రి జెసి దివాకర్ రెడ్డి సంతకాలు ఫోర్జరీ



**హైదరాబాద్** మాజీ మంత్రి జేసి దివకార్ రెడ్డి సంతకాలు ఫోర్జరీ అయ్యాయి. ఈ నేపథ్యంలో సాహితీ లక్ష్మి నారాయణతో పాటు కొడుకు సాత్విక్ తదితరులపై ఫోర్జరీ కేసు నమోదయింది. జూబ్లీ హిల్స్ రోడ్ నంబర్ 62 లో దివాకర్ రెడ్డి ఇల్లు అద్దెకు సాహితీ లక్ష్మీనారాయణ తీసుకున్నారు. మూడేళ్ల గడువు ముగిసినా ఖాళీ చేయకుండా వున్నారు. కోర్టు లో పిటిషన్ వేసిన జెసి దివాకర్ రెడ్డి సంతకాలు ఫోర్జరీ చేసి కోర్టులో లక్ష్మీనారాయణ కొడుకు సాత్విక్, న్యాయవాది వేసారు. దాంతో జేసీ జూబ్లీ హిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.

## రోడ్డు ప్రమాదంలో తల్లీ ఇద్దరు పిల్లలు దుర్మణం





**ఖమ్మం** ఖమ్మం జిల్లా రఘునాధాపాలెం మండలం హర్యాతండా వద్ద జరిగిన కారు ప్రమాదంలో ఇద్దరు పిల్లలతోతల్లి మృతి చెందారు. .

మృతులు బోడ కృషిక (5),క్రితన్య(2)తో సహా తల్లి కుమారి(25)గా గుర్తించార. .ఉద్దేశ్య పూర్వకంగానే కుమారి భర్త బొడా ప్రవీణ్ ఆక్సిడెంట్ చేసినట్లు బంధువులు ఆరోపించారు. .కావాలనే చంపి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు.ఘటనలో ...భర్త ప్రవీణ్ పరిస్థితి కూడా విషమంగా వుంది. వారంతా స్వగ్రామానికి వస్తుండగా ఘటన జరిగింది. .గత కొద్ది నెలలుగా భార్యాభర్తల మధ్య తీవ్ర విభేదాలున్నట్టు బంధువులు చెబుతున్నారు. .భర్త బొడా ప్రవీణ్ హైదరాబాద్ ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులుగా పనిచేస్తున్నాడు.

## పెడన మార్కెట్ యార్డులో రైతుల అందోళన

**పెడన** పెడన శాసనసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సొంటి నాగరాజు ఆధ్వర్యంలో రైతులు అందోళనకు దిగారు.

పెడన మార్కెట్ యార్డ్ నందు ఇన్పుట్ సబ్సిడీ విషయంలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని రైతులను అన్యాయం చేసి కనీసం సెంటు భూమిలేని వారికి ఎకౌంట్లో భారీ మొత్తంలో నగదు జమ చేసి భారీ స్కాం కి తెరలేపారని సొంటి నాగరాజ్ పేర్కొన్నారు. భూమి కలిగిన వ్యక్తులకు పంట నష్టం చేరకుండా చేసి తీవ్ర అన్యాయం చేశారని నాగరాజు మండిపడ్డారు. నష్టం వాటిలిన రైతులకు తగిన న్యాయం జరగాలని లేకుండే దీనిపై ఎంత దూరం వెళ్లడానికి అయిన సిద్ధమనిఅన్నారు. రైతు పక్షాన నిలబడి రైతుకు న్యాయం జరిగేలాగా చూస్తానని సొంటి నాగరాజ్ తెలిపారు. తదనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఏవో పై మరియు కంప్యూటర్ సిబ్బందిపై రాతపూర్వకమైన వినతి పత్రం అందజేశారు.

# కుక్క కోసం 100కి ఫోన్

**వరంగల్ :** వరంగల్‌లో ఓ వ్యక్తి పోలీసులకు ఊహించలేక షాక్ ఇచ్చాడు. ఇంట్లోకి చొరబడ్డ వీధి కుక్క ఎంతకు బయటికి వెళ్ళకపోవడంతో డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసులను తన ఇంటికి రప్పించాడు. ఆ కుక్కను వారిచేతే బయటకు వెళ్ళగొట్టించాడు.

ఈ విచిత్ర సంఘటన ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్మాజీపేటలో జరిగింది. ఇంటి యజమాని రాజేంద్రకుమార్ నిర్వాకం చూసిన పోలీసులు బిత్తరపోయారు.ఇంట్లోకి వీధి కుక్కలు చొరబడితే సహజంగా కర్ర పట్టుకొని బెదిరిస్తాం. ఏదో ఒక విధంగా ఆ కుక్కను భయపెట్టించి బయటకు వెళ్లగొడతాం. కానీ వరంగల్ గిర్మాజీపేటకు చెందిన రాజేంద్రకుమార్ అనే వ్యక్తి మాత్రం తన ఇంట్లోకి చొరబడ్డ కుక్కని వెళ్ళగొట్టడం కోసం డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసులను తన ఇంటికి రప్పించాడు. ఆ కుక్క ఎంతకు బయటికి వెళ్లడం లేదని, తరిమితే పైపైకి వచ్చి కరిచేందుకు యత్నిస్తోంది. మీరే వెళ్లగొట్టాలంటూ పోలీసులకు సూచించడం ఇప్పుడు ఓరుగల్లు హాట్ టాపిక్ అయింది.

# నోరు విప్పని టీడీపీ నేతలు

**విజయవాడ :** ఎన్నికలు ముగిసిన రోజులు గడుస్తున్నాయి. ఫలితాలు కూడా త్వరలోనే రానున్నాయి. మరి ఫలితాలపై తెలుగు తమ్ముళ్ల మౌనం ఎందుకు? అధినేత నుంచి కింది స్థాయి నాయకుల వరకు నోరు మెదపకపోవడం వెనుక కారణం ఏంటి.? మౌనం గెలుపునకు అంగీకారమా.? లేక పార్టీ స్ట్రాటజీలో భాగమా.? అసలేం జరుగుతుందో తెలియక పసుపు నేతలు డైలామాలో పడిపోయారట. తెలుగుదేశం పార్టీ కేడర్?లో ఇప్పుడు కొత్త టెన్షన్ మొదలైందట. పోలింగ్ జరిగి అప్పుడే రెండు వారాలు గడిచినా.. పార్టీ నేతల్లో ఒకప్పటి ఉత్సాహం కనబడటం లేదట. దీనికి కారణం ఏంటో తెలియక పసుపు పార్టీ కార్యకర్తలు తెగ మదన పడిపోతున్నారు. ఎన్నికలు జరిగిన నాటి నుంచి ఇప్పటి వరకూ ఫలితాల విషయంలో ఆ పార్టీ నేతేదైనా స్పందించకపోవడం వెనుక అసలు కారణం ఏంటా అని ఆందోళనలో ఉన్నారట. పోలింగ్?కు ముందు వరకూ తామే అధికారంలోకి వస్తున్నామంటూ పార్టీ అధినేత చంద్రబాబుతో పాటు ఇతర నేతలు కూడా తెగ ఊదరగొట్టేవారు. ఎన్నికల ప్రచారంలో కూడా ఇంకేముంది అధికారంలోకి వచ్చేశాం అనే విధంగా మాట్లాడేవారు. అలాంటిది ఇన్ని రోజులుగా మౌనం వహించడం వెనుక వ్యూహమా లేక ఇంకేదైనా కారణం ఉందా అని చర్చించుకుంటున్నారు..గతంలో ఎన్నికలు జరిగిన రోజు లేదా ఆ మర్నాడు పార్టీ అధినేత చంద్రబాబు మీడియా ముందుకొచ్చేవారు. ఫలితాలు ఎలా వస్తాయనేది ఊహిస్తూ తమ గెలుపుపై కామెంట్స్ చేసేవారు. కానీ ఈసారి మాత్రం చంద్రబాబు చిన్నమాట కూడా మాట్లాడలేదు. ప్రధాని మోడీ నామినేషన్ సమయంలో వారణాసి వెళ్లినప్పుడు మాత్రమే ఓ ఇంగ్లీష్ చానల్?తో మాట్లాడారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీయే అధికారంలోకి వస్తుందని చెప్పారు. అది మినహా ఇంకెక్కడా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఆ తర్వాత చంద్రబాబు విదేశీ పర్యటనకు వెళ్లిపోయారు. ఇక నారా లోకేష్, అచ్చెన్నాయుడు లాంటి వారు కూడా గెలుపుపై ఎలాంటి ప్రకటనలు చేయలేదు. ఇక పార్టీలో ఉన్న ఇద్దరుముగ్గురు నేతలు మాత్రం రాష్ట్రంలో జరగుతున్న రోజువారీ పరిణామాలపై ఈసీని లేదా డీజీపీని కలిసి ఫిర్యాదులు చేయడం మినహా ప్రభుత్వం ఏర్పాటుపై చిన్నమాట కూడా మాట్లాడటం లేదుఎన్నికల ఫలితాలపై అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు గెలుపుపై ధీమాగా ముందుకెళ్తున్నారు. గత ఎన్నికల కంటే ఈసారి మరింత మెరుగైన ఫలితాలు వస్తాయంటూ ఆ పార్టీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలు మరింత కాకపుట్టించాయి. ఓవైపు అధికార పార్టీ తమకున్న అంచనాలతో వేగంగా ముందుకెళ్తుంటే తమ పార్టీ నేతలు మౌనం ఎందుకు వహిస్తున్నారో తెలియక తెలుగు తమ్ముళ్లు టెన్షన్ పడిపోతున్నారట. అయితే టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు మాత్రం స్థానిక పరిస్థితుల ఆధారంగా గెలుపోటములపై ఇప్పటికే కేడర్?కు కొన్ని సంకేతాలు ఇస్తున్నారట.

అయితే తమ నేతల మౌనం గెలుపునకు కారణం అని చెబుతున్నారట. ఈనబోతూ రుచులెందుకని.. అధికారంలోకి వచ్చే సమయంలో అనవసర ప్రకటనలు ఎందుకులే అని మౌనంగా ఉన్నారట. తమకున్న నివేదికలు, సర్వేల ప్రకారం మంచి స్థానాలు వస్తున్నాయని ముఖ్య నేతలకు సమాచారం ఇస్తున్నారట. కానీ బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని కూడా చెబుతున్నారట. టీడీపీతో పాటు మిత్రపక్షంగా ఉన్న జనసేన,బీజేపీ నేతలు కూడా అసలు ఎన్నికలపై మాట మాత్రం మాట్లాడకపోవడం మరింత చర్చకు దారి తీస్తోంది. పార్టీ నేతల అంచనాలు ఎలా ఉన్నా.. కౌంటింగ్ సమయం దగ్గర పడుతుండటంపై మరింత ఆందోళన చెందుతున్నారట పసుపు పార్టీ కేడర్. అయితే పార్టీ పెద్దల మౌనం ఎలాంటి ఫలితాలకు దారి తీస్తుందోనని గుసగుసలాడుకుంటున్నారు కార్యకర్తలు.

# కమలాపురంలో హోరాహోరి పోరు

**కడప :** టీడీపీ, వైసీపీల మధ్య హోరాహోరీ పోరు సాగింది. వైసీపీ నుంచి సీఎం జగన్ మేనమామ పోచిమరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి మూడో సారిఎమ్మెల్యేగా పోటీ చేశారు. ఆయన ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయన్న నమ్మకంతో ఉన్నారు పూర్తి నమ్మకంతో ఉన్నారట. మరో వైపు పుత్తా నరసింహారెడ్డి కుమారుడు పుత్తా కృష్ణచైతన్యరెడ్డి, ఈ సారి టీడీపీ నుంచి పోటీకి దిగారు. ఎవరికి వారు ధీటుగా ప్రచారం చేశారు. ఆ క్రమంలో హ్యాట్రిక్ విజయంపై కన్నేసిన రవీంద్రనాథ్‌రెడ్డి ఆశలు నెరవేరడం అంత ఈజీ కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.కడప జిల్లాలో జగన్ పోటీ చేసిన పులివెందుల నియోజకవర్గానికి ఎంత ప్రాధాన్యత ఉందో..కమలాపురం సెగ్మెంట్ కూడా అదే రేంజ్లో ఫోకస్ అవుతుంది. ముందు నుంచి కాంగ్రెస్ లేదా ఇండిపెండెంట్ అభ్యర్థులను ఆదరిస్తూ వచ్చిన కమలాపురం ఓటర్లు.. వైసీపీని వరుసగా రెండు సార్లు గెలిపించారు. ఆ సెగ్మెంట్లో తెలుగుదేశం పార్టీ ఇప్పటి వరకు రెండు సార్లు మాత్రమే గెలవగలిగింది. అలాంటి చోట రెండు సార్లు వరుసగా గెలిచిన వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి హ్యాట్రిక్ విజయంపై ధీమాగా ఉన్నారు .. ఆయన ముఖ్యమంత్రి జనన్‌ని స్వయానా మేనమామ కావడంతో జిల్లాలో కమలాపురానికి ప్రాధాన్యత పెరిగిందిగడిచిన ఐదు సంవత్సరాలలో వైసీపీ హయాంలో అమలు చేసినసంక్షేమ కార్యక్రమాలను ఫోకస్ చేసుకుంటూ రవీంద్రనాథ్ ప్రచారం నిర్వహించారు. అలాగే టీడీపీ అభ్యర్థి వ్యతిరేకులను తనవైపు తిప్పుకోవడానికి తెరవెనుక ప్రయత్నాలు చేశారు. వైసీపీ ఈసారి కూడా నవరత్నాల హామీలతోనే ఎన్నికల బరిలోకి దిగింది. ఇప్పటి వరకు ఎంత మంత్రి లబ్దిదారులకు ఎంతెంత మొత్తాలు అందించామో? మళ్లీ గెలిస్తే ఎంత ఇస్తామో చెప్పుకుంటూ ప్రచారంలో దూసుకుపోయే ప్రయత్నం చేశారు వైసీపీ అభ్యర్థి.కమలాపురం నియోజకవర్గంలో గడిచిన 5 సంవత్సరాలలోఎటువంటి అభివృద్ధి జరగలేదని అసంతృప్తి ప్రజల్లో వ్యక్తమవుతుంది. రవీంద్రనాథ్‌రెడ్డి మొదటి సారి గెలిచినప్పుడు వైసీపీ ప్రతిపక్షానికి పరిమితమైంది. ఆ సానుభూతితో రెండోసారి గెలిపిస్తే.. అధికారంలో ఉండి కూడా నియోజకవర్గ అభివృద్ధికి ఎలాంటి ప్రయత్నం చేయలేదని.. రవీంద్రనాథ్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అదీకాక వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆయనపై అవినీతి ఆరోపణలు పెరిగిపోయాయి. ఇక సాయం కోసం తన దగ్గరకు వచ్చే వారిని కూడా ఆయన పట్టించుకోలేదని.. కేవలం తన సామాజికవర్గం వారికి మాత్రమే న్యాయం చేశారన్న విమర్శలు నియోజకవర్గవ్యాప్తంగా వినిపిస్తున్నాయి.ఎన్డీఏ కూటమి నుంచి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కమలాపురం నియోజకవర్గంలో పుత్తా నరసింహారెడ్డి తనయుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి బరిలో నిలిచారు. ఎన్నికలకు కొన్ని నెలల ముందు నుంచే టికెట్‌పై నమ్మకంలో పుత్తా కుటుంబసభ్యులు నియోజకవర్గంలో ఓటర్లందరినీ కలుస్తూ ప్రచారం నిర్వహించారు. సెగ్మెంట్‌లోని ప్రతి ఇంటినీ ఒకటికి రెండు సార్లు టచ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం గడిచిన ఐదు సంవత్సరాలుగా చేసిన అవినీతిని ఎండగడుతూ.. అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే వైఫల్యాన్ని ఎత్తి చూపుతూ ప్రజలతో మమేకమయ్యే ప్రయత్నం చేశారు.ఈ సారి కమలాపురంలో టీడీపీని మరింత బలోపేతం చేశామని ఈ సారి ఎట్టి పరిస్థితుల్లో గెలుస్తామన్న ధీమా పుత్తా ఫ్యామిలీలో కనిపిస్తుంది. 2004 నుంచి తమ కుటుంబం టీడీపీకే లాయల్‌గా ఉండటం. తన తండ్రి పుత్తా నరసింహారెడ్డి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయిన సానుభూతి .. ఈ సారి తన విజయానికి దోహదం చేస్తాయని చైతన్యరెడ్డి నమ్మకంతో ఉన్నారు. ఈసారి కమలాపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమంటున్నారు.పుత్తా చైతన్య రెడ్డి ప్రధానంగా కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లి మర్రి మండలం, చింతకొమ్మ దిన్నె మండలం, చెన్నూరు మండలం వంటి మేజర్ మండలాలలో వైసీపీ శ్రేణులను టీడీపీలో చేర్చుకుంటూ విస్తృతంగా ప్రచారం చేశారు. మరోవైపు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ..హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లారు.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తెలుగింటి ఆడపడుచులకు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. యువనేత అయిన చైతన్యరెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయడం ఇదే మొదటి సారి అయినా.. తన తండ్రితో కలిసి ముందు నుంచి ప్రజలకు అందుబాటులో ఉండేవారన్న గుడ్ విల్ ఉంది .. ఇచ్చిన మాట తప్పడు అని చైతన్య రెడ్డిపై మంచి అభిప్రాయం నియోజకవర్గ ప్రజల్లో ఉంది.మరోవైపు వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి రవీంద్రనాథ్‌రెడ్డి తాని ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదన్న విమర్శలు ఉన్నాయి.. ఏళ్ల తరబడి కమలాపురం నియోజకవర్గ ప్రజల ఆశ అయిన రైల్వే బ్రిడ్జిని నిర్మిస్తానని హామీ ఇచ్చిన రవీంద్రనాథ్‌రెడ్డి.. గెలిచాక ఆ విషయమే మర్చిపోయారని స్థానికులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారంట.. ఆ క్రమాంలోఈసారి అధికార పార్టీ వైసీపీపై ఉన్న ప్రజా వ్యతిరేకతను తెలుగుదేశం పార్టీ తన వైపు తిప్పుకుని గెలుపు దిశగా గట్టిగానే పావులు కదిపింది.గత నాలుగు ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి చైతన్య రెడ్డి తండ్రి పుత్తా నరసింహారెడ్డి ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చారు .

రెండు సార్లు గెలుపు ముంగిట వరకు వచ్చి ఓడిపోయారు .. ఆ లెక్కలతో ఈ సారి చైతన్యరెడ్డి పోల్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి సారించి అన్ని బూత్‌లను స్వయంగా పర్యవేక్షించారు.. ఆ క్రమంలో ఈ సారి 84.44 పోలింగ్ శాతం నమోదైందని.. గతం కంటే 20 వేల మంది ఓటర్లు పెరిగారని .. అదే తమ విజయానికి బాట వేస్తుందని టీడీపీ శ్రేణులు అంటున్నాయి ? ఈ సారి ఎన్నికల్లో ఓటుకు నోట్లు వెదజల్లిన వైసీపీ వర్గాలుసైతం అదే ధీమాతో కనిపిస్తున్నాయి .. మరి కమలాపురం నియోజకవర్గ ప్రజలు ఎవరికి పట్టం కట్టారో తెలియాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## చివరి ప్రసంగం తర్వాత కన్యాకుమారికి మోడీ

**కన్యకుమారి :** లోక్‌సభ ఎన్నికలు–2024 చివరి దశకు చేరుకున్నాయి. ఏడో, చివరి దశ పోలింగ్ జూన్ 1న జరగనుంది. ప్రతిసారీ మాదిరిగానే ఈ ఎన్నికల్లోనూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ ర్యాలీలు నిర్వహించారు. రోజులో నాలుగైదు ఎన్నికల బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు. ఈ ఎన్నికల కోసం ప్రధాని మోదీ చివరి ర్యాలీ మే 30న జరగనుంది. దీంతో చివరి దశ ప్రచారానికి తెరపడనుంది. ర్యాలీ అనంతరం ప్రధాని మోదీ తమిళనాడుకు చేరుకుంటారని సమాచారం. 30వ తేదీ రాత్రి విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత, ప్రధాని మోదీ కన్యాకుమారి వెళతారు. అక్కడ వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేస్తారని తెలుస్తోంది.మే 30వ తేదీ ఉదయం 11 గంటలకు పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రధాని ప్రసంగిస్తారు. ఆ తర్వాత తమిళనాడు వెళ్లి అక్కడ రాత్రికి విశ్రాంతి తీసుకోనున్నారు. మే 31 నుంచి జూన్ 1వ తేదీ వరకు సంబంధించిన ప్రధానమంత్రి అధికారిక కార్యక్రమం ఇంకా విడుదల కాలేదు. అయితే 2019 ఎన్నికలలో చివరి దశ ఓటింగ్ సమయంలో ప్రధాని మోదీ కేదార్‌నాథ్‌కు వెళ్లి అక్కడ రుద్ర గుహలో ధ్యానం చేశారు. ఈసారి మాత్రం తమిళనాడులోని కన్యాకుమారికి వెళ్తారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.స్వామి వివేకానంద 1893లో ప్రపంచ మతాల మండలిలో పాల్గొనేందుకు అమెరికాలోని చికాగో వెళ్లారు. ఇక్కడ ఆయన ప్రసంగం ప్రతిధ్వని ప్రపంచమంతా వినిపించింది. ఇప్పటి కూడా ఆయన ప్రసంగం మహా గొప్పగా కొనయాడుతారు. ఆ పర్యటనకు ముందు ఆయన 1892 డిసెంబర్ 24న కన్యాకుమారిని సందర్శించారని చెబుతారు. ఇక్కడ సముద్ర తీరానికి దాదాపు 500 మీటర్ల దూరంలో నీటి మధ్య భారీ బండ కనిపించింది. ఈదుకుంటూ అక్కడికి చేరుకుని ధ్యానంలో మునిగిపోయారు. చివరికి అతను తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చడానికి అవసరమైన జ్ఞానాన్ని సాధించారు. అందుకే విశ్వఖ్యాతి సంపాదించి నరేంద్రుడు వివేకానందుడు అయ్యాడు.1970లో స్వామి వివేకానందకు అంకితం చేసిన గొప్ప స్మారక భవనాన్ని ఈ శిల సమీపంలో నిర్మించారు. ఇందులో నాలుగు మంటపాలు ఉన్నాయి. ఈ ఆలయ నిర్మాణ వివరాలు పురాతన శైలిలో ఉంటాయి. దీని 70 అడుగుల ఎత్తైన గోపురం ఎరుపు, నీలం గ్రానైట్‌తో నిర్మించారు. ఈ స్థలం 6 ఎకరాల్లో విస్తరించి ఉంది.ఇక్కడ 4 అడుగుల ఎత్తైన వేదికపై స్వామి వివేకానంద పెద్ద విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు. కంచుతో చేసిన ఈ విగ్రహం ఎత్తు దాదాపు ఎనిమిదిన్నర అడుగులు. ఈ రాయికి సంబంధించి మరో కథ కూడా ఉంది. సముద్రపు నీటిలో ఉన్న ఈ రాతిపై కన్యాకుమారి దేవి శివుడిని పూజిస్తూ తపస్సు చేసిందని ప్రతీతి. అతని పాదముద్రలు కూడా ఇక్కడ దొరికాయి. అందుకే ఈ ప్రదేశం మతపరమైన ప్రాముఖ్యతను కూడా సంతరించుకుంది. స్మారక చిహ్నంలో నమస్తుభ్యం జగదాంబ అనే అసెంబ్లీ హాలు, సభా మండపం కూడా ఉన్నాయి.ఈ స్మారక చిహ్నం ఐక్యతకు చిహ్నం, ఎందుకంటే దేశం మొత్తం దాని కోసం పని చేసింది. దీని ప్రారంభోత్సవంలో అన్ని రాష్ట్రాల ప్రజలు పాల్గొన్నారు. ఈ స్మారక చిహ్నన్ని కంచి కామకోటి పీఠం పరమాచార్య రూపొందించారు. మొదటి విరాళాన్ని చిన్మయ మిషన్‌కు చెందిన స్వామి చిన్మయానంద అందించారు. ఇందుకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వాలు సహకరించాయి.

## కేసీఆర్ ముద్ర చేరిపేసేందుకు...

# 3 నిర్ణయాలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దం గడిచింది. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి పదేళ్లు అధికారంలో ఉండి గద్దె దిగే వరకు కేసీఆర్ తనదైన ముద్ర వేశారు. తెలంగాణ పితగా సొంత పార్టీ నేతలు కీర్తిస్తూ.. ఆ అభిప్రాయాన్ని ప్రజల్లోకి జొప్పించే ప్రయత్నం చేశారు. దీంతో కేసీఆర్‌కు తెలంగాణలో ప్రత్యేక ఇమేజ్ ఉంది. గతేడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో కేసీఆర్ ముద్ర చెరిపేసే ప్రయత్నాలు చేపట్టారు.ప్రభుత్వాలు మారితే విధానాలు మారడం తెలుగు రాష్ట్రాల్లోనే జరుగుతోంది. ఏపీలో చంద్రబాబు నాయకుడు అమరావతి రాజధానిగా చరిత్రలో నిలిచిపోవాలనుకున్నారు. కానీ, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్.. చంద్రబాబు ముద్ర చెరిపేలా మూడు రాజధానుల అంశం తెరపైకి తెచ్చారు. చంద్రబాబు విధానాలను మార్చారు. విశాఖను ప్రధాన రాజధానిగా మార్చాలని ప్రయత్నిస్తూ తద్వారా తన ముద్ర వేసుకోవాలని సూస్తున్నారు. ఈక్రమంలో జగన్ తీరును విమర్శించిన టీడీపీ తెలంగాణలో మాత్రం కాంగ్రెస్‌కు మద్దతు చెబుతోంది.ఏపీలో చంద్రబాబు, జగన్ తరహాలోనే తెలంగాణలో రేవంత్‌రెడ్డి కూడా మాజీ సీఎం ముద్రను చెరిపేసేలా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రగీతాన్ని ఓ కొలిక్కి తెచ్చారు. తెలంగాణ తల్లికి తుదిరూపు ఇచ్చారు. ఇప్పుడు తెలంగాణ అధికారిక చిహ్నం విషయంలోనూ కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటేలా చిత్రకారుడు రుద్ర రాజేశ్‌తో చర్చలు జరిపారు. కీలక సూచనలు చేశారు. ఇదే సమయంలో తెలంగాణ జాతిపితగా జయశంకర్‌ను తెరపైకి తెచ్చారు. మొత్తంగా కేసీఆర్ ముద్ర లేకుండా చేస్తున్నారు. తద్వారా తెలంగాణలో అధికారం మారితే విధానాలు మారతాయన్న సంకేతం ఇస్తున్నారు. రెండు రాష్ట్రాలో ఇలాగే వ్యవహరిస్తుండడం చర్చనీయాంశం అవుతోంది.ఇదిలా ఉంటే.. తెలంగాణలో కేసీఆర్ స్థానం ఆక్రమించేందుకు రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే ఇది అంత ఈజీ కాదంటున్నారు. విధానపరమైన మార్పులు చేసినంత మాత్రాన ఒకరి గుర్తింపును చెరిపేయాలని భావించడం సరికాదంటున్నారు. గతంలో ఇలాంటి పరిస్థితులు తమిళనాట ఉండేవని, ఇప్పుడు తెలుగు రాష్ట్రాలకు ఆ సంస్కృతి మారడం మంచిది కాదని పేర్కొంటున్నారు. కేసీఆర్ ముద్ర చెరిపేయాలని రేవంత్ ప్రయత్నిస్తున్నా.. కేసీఆర్ స్థాయిలో గుర్తింపు రావడం కష్టమని పేర్కొంటున్నారు.

# త్వరలో మరిన్ని డయాలసిస్ సెంటర్లు

**హైదరాబాద్ :** రాష్ట్రంలో అతి త్వరలో మరిన్ని డయాలసిస్ సెంటర్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో దాదాపు 150 కేంద్రాలు నడుస్తున్నాయి. వీటి సంఖ్యను పెంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సోమవారం కోఠిలోని టీజీఎంఎస్ఐడీసీ కార్పొరేషన్‌లో రివ్యూ నిర్వహించారు. కొత్తగా ఏర్పాటు చేయబోయే 9 మెడికల్ కాలేజీలు, డయాలసిస్ సెంటర్లు పెంపు, టీ హబ్ ల్యాబ్ పరిస్థితిపై ఆయన సమీక్షించారు. రాష్ట్రంలో కిడ్నీ ఫెయిల్యూర్ పేషెంట్ల సంఖ్య రెట్టింపు అవుతున్న నేపథ్యంలో వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేల రిక్వెస్టుల మేరకు డయాలసిస్ కేంద్రాలను పెంచాల్సి ఉన్నదని మంత్రి ఆఫీసర్లతో చర్చించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కేంద్రాల్లో నాలుగు, ఐదు సెషన్స్‌లో నిర్వహించాల్సి వస్తున్నది. దీంతో డయాలసిస్ పేషెంట్లు ఎక్కువున్న చోట మరిన్ని సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నది.ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే వైద్యారోగ్యశాఖ ఆయా సెంటర్ల ఏర్పాటుకు చొరవ చూపనున్నది. నేషనల్ మెడికల్ కమిషన్ విజిట్ నేపథ్యంలో కొత్త మెడికల్ కాలేజీల్లో అన్ని సౌకర్యాలు, స్టాఫ్‌ను సమకూర్చుకోవాలని మంత్రి సూచించారు. మరోవైపు టీ డయాగ్నస్టిక్ హబ్స్ అన్నింటినీ ఒకే గొడుకు కిందకు తీసుకురానున్నారు. జిల్లా ఆసుపత్రులు ఐసీటీసీ, ఐడీఎప్పీ, టీబీ ఇలా ఈ ల్యాబ్స్‌లలో వేర్వేరుగా శాంపిళ్లు సేకరించి టెస్టులు చేస్తున్నారు. ఇక నుంచి ఇవన్నీ ఒకే చోట పూర్తవుతాయి. అంతేగాక అన్ని రిపోర్టులు ఆన్ లైన్ అందజేయనున్నారు. ఇప్పటి వరకు కేవలం టీ హబ్స్ ల్యాబ్స్‌లోనే ఆన్ లైన్ రిపోర్టులు ఇస్తున్నారు. ఇక నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఏ ప్రభుత్వాసుపత్రుల్లో టెస్టులు చేసినా, అంతా ఆన్ లైన్‌లోనే ఇవ్వనున్నారు. అత్యవసర టెస్టులను కూడా పొందుపరచనున్నారు.

## అరకు కాఫీకి ఇంటర్నేషనల్ బ్రాండ్...

**విజయనగరం :** అంతర్జాతీయ మార్కెట్లో అత్యంత డిమాండ్ ఉన్న అరకు వ్యాలీ కాఫీకి ఆర్గానిక్ బ్రాండ్ మరింత క్రేజ్ తేనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు పండించే అరకు వ్యాలీ కాఫీ, మిరియాలకు సేంద్రియ ధ్రువపత్రం(ఆర్గానిక్ సర్టిఫికేషన్) లభించింది. కేంద్ర ప్రభుత్వ ఆదీనంలోని వ్యవసాయ, ఆహారోత్పత్తుల ఎగుమతుల అభివృద్ధి సంస్థ(అపెడా) ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. దీంతో ఏపీ గిరిజన సహకార సంస్థ(జీసీసీ) నాలుగేళ్లుగా చేస్తున్న కృషి ఫలించింది. దీనివల్ల గిరిజన రైతులు పండించిన కాఫీ, మిరియాలకు అంతర్జాతీయ మార్కెట్లో మరింత మంచి ధరలు దక్కనున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిడివిజన్ పరిధిలోని గొందిపాకలు, లంబసింగి, కప్పాలు క్లస్టర్లలో 1,300 మంది గిరిజన రైతులు 2184.76 ఎకరాల్లో పండిస్తున్న కాఫీ, మిరియాలకు సేంద్రియ ధ్రువపత్రం సాధించడం కోసం నాలుగేళ్లుగా కృషిజరిగింది. తొలుత గొందిపాకలు గ్రామానికి చెందిన రైతులు సేంద్రియ సాగులో ముందున్నారు. గ్రామంలోని రైతులంతా కలసి గిరిజన గ్రామ స్వరాజ్య సంఘంగా ఏర్పడి సేంద్రియ సాగుకు శ్రీకారం చుట్టారు.ఎరువులు వేయకుండా సేంద్రియ పద్ధతుల్లోనే కాఫీ, అంతర పంటగా మిరియాలను పండిస్తున్నారు. గొందిపాకలుతో పాటు లంబసింగి, కప్పులు గ్రామాల్లో రైతులతోనూ సమావేశాలు నిర్వహించిన జీసీసీ సేంద్రియ సాగును ప్రోత్సహించింది. దీంతో మూడేళ్లుగా క్రమం తప్పుకుండా స్కోప్ సర్టిఫికెట్ వచ్చేలా జీసీసీ కృషి చేసింది. మూడేళ్లపాటు దీనిపై సునిశిత అధ్యయనం పూర్తికావడంతో నాల్గో ఏడాది సేంద్రియ సాగు ధ్రువపత్రం జారీకి అపెడా ఆమోదం తెలిపింది. దీంతో తొలి విడతులో చింతపల్లి మండలంలోని 2,184.76 ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్న దాదాపు 1,300 మంది గిరిజన రైతులకు సేంద్రియ ధ్రువపత్రాలు అందించనున్నారు. ఇదే తరహాలో జీకే వీధి, పెదవలస, యెర్రచెరువులు క్లస్టర్లలో మరో 1,300 మంది రైతులు సుమారు 3,393.78 ఎకరాల్లో పండిస్తున్న కాఫీ, మిరియాలు పంటలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. వచ్చే ఏడాది జనవరి నాటికి వాటికీ సేంద్రియ ధ్రువపత్రాల జారీ ప్రక్రియను ప్రారంభించనున్నారు. కాగా, ఒక పంటకు సేంద్రియ ధ్రువపత్రం సాధించడం అంత తేలిక కాదు. ఇందుకు పెద్ద కసరత్తే ఉంటుంది.థర్డ్ పార్టీ వెరిఫికేషన్, ప్రతి విషయం ఆన్‌లైన్ వెరిఫికేషన్, ఆన్‌లైన్ అప్డేషన్, ప్రతి రైతు వ్యవసాయ క్షేత్రం జియో ట్యాగింగ్, వాటన్నింటినీ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయడం వంటివి ఏ మాత్రం ఏమరుపాటు లేకుండా నిర్వహించాలి. వీటన్నిటినీ జీసీసీ అధికారులు సకాలంలో విజయవంతంగా పూర్తిచేశారు. వైఎస్ జగన్ ఆదేశాలతో జీసీసీ సమర్థంగా సేవలందిస్తోంది. ఇప్పటికే సేంద్రియ బ్రాండింగ్‌తో నాణ్యమైన పసుపు,తేనెను టీటీడీకీ సరఫరాచేస్తున్నా. తాజాగా నాలుగేళ్ల కృషి ఫలించడంతో కాఫీ, మిరియాల సాగుకు సేంద్రియ సాగు ధ్రువపత్రం దక్కడం జీసీసీ చరిత్రలో మరో మైలురాయి. ఇది సాధించినందుకు గర్వంగా ఉంది. ?శోభ స్వాతిరాణి, చైర్‌పర్సన్, గిరిజన సహకార సంస్థ

# లోన్ యాప్ ఆగడాలు

**విజయవాడ :** లోన్ యాప్ నిర్వాహకుల ఆగడాలు రోజురోజుకూ పెచ్చుమీరుతున్నాయి. ఈ యాప్ నిర్వాహకుల వేధింపులకు ఎంతో మంది బలి అవుతున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు పదుల సంఖ్యలో యువత,మహిళలు లోన్ యాప్ నిర్వాహకులు వేధింపులకు బలి అయ్యారు. ఈ తరహా యాప్‌ల్లో రుణాలు తీసుకోవద్దంటూ పోలీసులు, నిపుణులు హెచ్చరిస్తున్నా.. చాలా మంది రుణాలు తీసుకుంటూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. తాజాగా లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తాళలేక ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విద్యార్థి మృతదేహం గుంటూరు జిల్లా తాడేపల్లి వద్ద కృష్ణా నదిలో లభ్యమైంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడకు చెందిన మురికింటి వంశీ ఇంజనీరింగ్ ఫైనలియర్ చదువుతున్నాడు. ఇంట్లో తెలియకుండా లోన్ యాప్‌లో పది వేలు రూపాయలు రుణం తీసుకున్నాడు. యాప్‌నిర్వాహకులు ఆ మొత్తాన్ని చెల్లించాల్సిందిగా కొద్దిరోజులు నుంచి వేధిస్తున్నారు.ఈ విషయాన్ని ఇంట్లో చెప్పేందుకు భయపడిన వంశీ ఈ నెల 25న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తాను చనిపోతున్నానంటూ కుటుంబ సభ్యులకు మెసేజ్ పెట్టాడు. ఆ తరువాత నుంచి ఫోన్ స్విచాఫ్ వచ్చింది. ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు రెండు రోజులుగా గాలించారు. ఈ క్రమంలోనే తాడేపల్లి కృష్ణా నది వద్ద మొబైల్ ఫోన్, చెప్పులు, బైక్ కనిపించాయి. నదిలో గాలింపు చేపట్టగా వంశీ మృతదేహాన్ని గుర్తించారు. తండ్రి ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు మృతదేహాన్ని బయటకు తీశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రుణ యాప్‌లు నిర్వాహకులు ఆగడాలు పెచ్చుమీరుతున్న నేపథ్యంలో కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని నిపుణులు చెబుతున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారి అవసరాలను ఆసరా తీసుకుని రుణ యాప్ నిర్వాహకులు భారీ మొత్తంలో దోచుకుంటున్నారని, తీసుకున్న అప్పులు చెల్లించినా పదుల రెట్లు వసూలు చేస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న ఫిర్యాదులు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఈ తరహా యాప్‌లను దేశంలో నిషేధించాలని, అప్పుడే ఈ తరహా మరణాలకు అడ్డుకట్ట వేయగలమన్న భావనను నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, సైబర్ నిపుణులు ఎంతగా అవగాహన కలిగిస్తున్నా.. చాలా మంది ఈ తరహా లోన్లకు మోసపోతున్నారు.

## అదుపు తప్పిన ఇన్నోవా..

# యువకుడికి తీవ్ర గాయాలు

**హైదరాబాద్** సైదాబాద్ జయ నగర్ ప్రధాన రహదారిపై ఇన్నోవా కార్ బీభత్సం సృష్టించింది. తెల్లవారు జామున నిర్లక్ష్యంగా ఇన్నోవా కారు రోడ్డుపై వెళుతున్న నాలుగు వాహనాలను ఢీకొట్టింది.ఈ ఘటనలో బైక్ పై వెళుతున్న యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి . వెంటనే ఆసుపత్రి కి తరలించారు.ప్రమాదానికి కారణమైన ఇన్నోవా కార్ అపకుండానే వెళ్లిపోయింది. కేసు నమోదు చేసుకున్న సైదాబాద్ పోలీసులు ఇన్నోవా కార్ వివరాలు సేకరిస్తున్నారు

## కేబినెట్‌లోకి మైనంపల్లి...?

**మెదక్ :** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల సంగ్రామం ముగిసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను లోక్‌సభ ఎన్నికల్లోనూ రిపీట్ చేయాలని, తెలంగాణలొ మెజారిటీ ఎంపీ స్థానాలను 'చే'జిక్కించుకోవాలని టీపీసీసీ చీఫ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నీ తానై వ్యవహించారు. 15 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తన సొంత జిల్లా మహబూబ్‌నగర్ ఎంపీ స్థానంలో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ఏకంగా ఏడు సభలు నిర్వహించారు.ఎన్నికల సంగ్రామం ముగిసింది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఫలితాలతో సంబంధం లేకుండా సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టిపెట్టారు. ఇటీవలే కేబినెట్ మీటింగ్ నిర్వహించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీకి కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.పూర్తిస్థాయి పాలనను అందించేందుకు తెలంగాణలో ఖాళీగా ఉన్న కేబినెట్ స్థానాలు భర్తీ చేయాలని సీఎం నిర్ణయించారు. మొత్తం 17 స్థానాలకు 11 స్థానాలే భర్తీ చేశారు. ఇంకా ఆరు ఖాళీగా ఉన్నాయి. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత కేబినెట్ విస్తరణతోపాటు నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్సీ స్థానాలు భర్తీ చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఎన్నికల ఫలితాలు, నేతల పనితీర, పార్టీ విధేయులకు ఇటు మంత్రిర్గంలో అటు పార్టీలో, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వనున్నారు.పూర్తిగా పాలనపై దృష్టి సారించేందుకు సీఎం రేవంత్ పీసీసీ పదవి నుంచి కూడా తప్పుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు అధిష్టానానికి సమాచారం ఇచ్చారు. తన వారసులుగా ఎవరిని నియమించాలో కూడా ప్రతిపాదించారు. ఎన్నికల ఫలితాల ఆధారంగా రేవంత్ ప్రతిపాదన ఆమోదం పొందే అవకాశం ఉందిఇక తెలంగాణ కేబినెట్‌లోకి యువ నేతలు తీసుకోవాలని కూడా కాంగ్రెస్ అధిష్టానం భావిస్తోంది. ఈమేరకు సీఎం రేవంత్‌కు సూచనప్రాయంగా సమాచారం అందించింది. యువతకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలియజేసేందుకు ఇప్పటికే బల్మూరి వెంకట్‌కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చింది. ఇక కేబినెట్‌లోకి కూడా ఓ యువ ఎమ్మెల్యేను తీసుకోవాలని భావిస్తోంది. ఈ క్రమంలో అతి చిన్న వయస్కుడైన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పేరు తెరపైకి వచ్చింది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనంపల్లి హన్మంతరావు అనూహ్యంగా తనతోపాటు, తన కొడుకు రోహిత్‌కు టికెట్ తెచ్చుకున్నారు. ఎన్నికల్లో హన్మంతరావు ఓడిపోగా, రోహిత్ విజయం సాధించారు. ఇప్పుడు కేబినెట్‌లోకి యువ నేతను తీసుకోవాలని అధిష్టానం భావించిన నేపథ్యంలో తన కొడుకుకు మంత్రి పదవి దక్కేలా ఢిల్లీలో చక్రం తిప్పారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే రోహిత్ మంత్రి కావడం ఖాయం. అదే జరిగితే రోహిత్ రొట్టెముక్క తేనెలో పడినట్లే

# అన్నదాన కార్యక్రమం

**వేములవాడ** దాతల సహకారంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 1128 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రాజన్న ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని,అన్నదాతలు సల్లగా ఉండాలని నేటి అన్నదాతలుగా కొనయిపల్లి మాజీ ఎం.పీ.టీ.సీ నరుకుల సునీత రాంకిషన్ రావు దంపతులు,బాసాని రాజశేఖర్ పుట్టినరోజు సందర్భంగా వీరి మిత్రబృందం శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు,గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు,దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలిపారు.

# పదేళ్లలో తెలంగాణకు రాచరిక పోకడలు వచ్చాయా.?

అనే పాటనే తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతంగా భావిస్తూ వస్తున్నారని ఇది తెలంగాణ రాష్ట్ర అధికారిక గీతం కాదని ప్రకటించారు. 'జయ జయహే తెలంగాణ' పాటను తాము రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తించలేదని అన్నారు. రాష్ట్రం గీతం రాసుకున్నప్పుడు దాని గురించి ప్రకటన చేస్తామని సీఎం కేసీఆర్ చెప్పారు. అయితే ఈ పాట తెలంగాణలో అనధికారికంగా అధికార గేయంగా గుర్తింపు పొందింది. అందుకే రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి రాగానే గుర్తింపు నిస్తామన్నారు. ఈ పాట ద్వారా ఊపిరి పీల్చుకొని లక్షలాది మంది తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నార%స్త్ర%. తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలు, కాలేజీలు, స్కూళ్లు, నగరాలు, పట్టణాలు, పల్లెలు, గ్రామాలు, అన్ని వీధుల్లోనూ ఇదే గేయం మోర్మోగింది. 'జయజయహే తెలంగాణ' నినాదంతో రాష్ట్రాన్ని సాధించారని, రాష్ట్రాన్ని సాధించిన ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా మార్చుతామని స్పష్టం చేశారు. అన్నట్లుగానే నేడు రాష్ట్ర గేయంగా ప్రకటించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి స్వరకల్పనలో సిద్ధం చేస్తున్నారు. జూన్ రెండున ఆవిష్కరించబోతున్నారు. ఈ విషయంలో అధికారిక గేయంగా జయ జయహే తెలంగాణను ప్రకటించకపోవడం ఉద్యమకారుల్లో అసంతృప్తిని కలిగించిందని చెప్పుకోవచ్చు.

### తెలంగాణ చిహ్నంలో రాచరిక పోకడలు ఉన్నాయన్న రేవంత్ రెడ్డి

తెలంగాణకు ఘనమైన పోరాటాల చరిత్ర ఉంది. పాలకుల అహంకారాన్ని ప్రజలు అసలు సహించరు. నాటి రాజకార్ల నుంచి నేటి రాజకీయ నేతల వరకూ ఎవరిపైనేనా పోరాటాలకు ఏ మాత్రం వెనుకడుగు వేయరు. రాచరిక పోకుడల్ని అసలు అంగీకరించారు. ఖచ్చితంగా ఇదేపాయింట్ ను పట్టుకున్న రేవంత్ రెడ్డి తెలంగాణ చిహ్నాన్నిమారుస్తామని ప్రకటించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రముఖ ఆర్టిస్ట్ ఏలే లక్ష్మణ్‌కు ప్రభుత్వ చిహ్నం రూపొందించే బాధ్యత అప్పగించారు వృత్తాకారంలో వృత్తం గోధుమ, అంతర వృత్తం చిలకపచ్చ రంగులో ఉంటాయి. వాటి మధ్యలో పైభాగంలో గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ అని ఆంగ్లంలో, దాని కింద తెలంగాణ ప్రభుత్వం అని తెలుగు, ఉర్దూ భాషల్లో ఉంటుంది. మధ్య వృత్తంలో కాకతీయ కళా తోరణం, దాని మధ్యలో చార్మినార్ గుర్తు, దానిపై మూడు సింహాల చిహ్నం ఉంటాయి. బాహ్య వలయం దిగువన "సత్యమేవ జయతే" అని ఉంటుంది. చిహ్నంలో వరంగల్ కాకతీయ తోరణం, చార్మినార్ రెండు కనిపిస్తాయి. అయితే ఈ రెండు రాచరిక పోకడలకు నిదర్శనం అని రేవంత్ రెడ్డి భావన. తెలంగాణ అంటేనే త్యాగాలు, పోరాటాలని ఇక్కడ రాచరిక ఆనవాళ్లకు చోటు లేదని ప్రకటించారు. అధికారిక చిహ్నంలో కాకతీయ తోరణం కూడా ఉండబోదని సమ్మక్క-సారక్క, నాగోబా జాతర స్ఫూర్తి ప్రతిబింబించేలా తెలంగాణ చిహ్నాన్ని తయారు చేస్తున్నామని రేవంత్ ప్రకటించారు. అంటే తెలంగాణ చిహ్నాన్ని సంపూర్ణంగా మార్చేస్తున్నారన్నమాట.

### తెలంగాణ తల్లి విగ్రహం కూడా మార్పు

తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఉద్యమం సమయంలోనే కేసీఆర్ ఆవిష్కరించారు. తర్వాత ఆ విగ్రహ నమూనానే తెలంగాణ తల్లి గా ప్రకటించారు. కానీ
తెలంగాణ తల్లి విగ్రహం సగటు తెలంగాణ బిడ్డలా లేదని కేసీఆర్ కుమార్తె కవితలా ఉందని కాంగ్రెస్ పార్టీ నేతలు మొదటి నుంచి ఆరోపిస్తున్నారు. ప్రస్తుతమున్న తెలంగాణ తల్లి విగ్రహం కూడా తలపై కిరీటంతో రాచరికానికి చిహ్నంగా ఉందని తెలంగాణ అస్తిత్వం ఉట్టిపడేలా తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు చేర్పులు చేపడతామని రేవంత్ కేబినెట్ ప్రకటించింది. ఆ ప్రకారం మార్పు చేర్పులు చేయాలని నిర్ణయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే విగ్రహం ఓ తల్లిలా ఉంటుందని సీఎం రేవంత్ ప్రకటించారు. ఈ విగ్రహాన్ని జూన్ రెండో తేదీన ఆవిష్కరించనున్నారు.

### పదేళ్లలో కేసీఆర్ మార్క్ ను చెరిపేయడానికే రేవంత్ చేస్తున్నారా.?

ఇప్పటికే కేస్సీర్ సర్కార్ తీసుకున్న పలు నిర్ణయాలను రేవంత్ మార్చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టిజి అనే పదం వినిపించేది, కనిపించేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దాన్ని టిజిగా పిలుచుకోవాలని, వాహనాలపై టిజి వుంటుందని అందరూ భావించారు. కానీ కేసీఆర్ మాత్రం టిజి కాదని టీఎస్ ను ఖరారు చేశారు.త పదేళ్లుగా కొనసాగిన టీఎస్ ను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే టిజిగా మార్చింది. ఇకపై తెలంగాణ రాష్ట్రాన్ని టిజిగా సంబోధించేలా చర్యలు తీసుకుంది. తెలంగాణపై బీఆర్ఎస్ ముద్రను చెరిపేయడానికే రేవంత్ రెడ్డి ఇలా చేస్తున్నారన్న ఆరోపణలు కూడా బలంగానే ఉన్నాయి. అయితే రేవంత్ రెడ్డి మాత్రం ఇలాంటి వాదనల్ని బలంగా కొట్టి పేస్తున్నారు. తెలంగాణ అస్థిత్వం కోసమే తాను నిర్ణయాలు తీసుకుంటున్నానని స్పష్టం చేశారు. కేసీఆర్ కేవలం రాచరిక పోకడలతో తాను తన కుటుంబం గుర్తుకు వచ్చేలా నిర్ణయాలు తీసుకున్నారని అంటున్నారు.

### ప్రజల నుంచి వ్యతిరేకత రాకపోతే మార్పుకు అంగీకారం ఉన్నట్లే

రేవంత్ రెడ్డి కొత్తగా మార్పుల గురించి చెప్పడం లేదు. ఎన్నికల సమయం నుంచి చెబుతున్నారు. అధికారంలోకి వచ్చాక ఫిబ్రవరిలో జరిగిన కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నారు. ఈ మార్పులపై బీఆర్ఎస్ నేతలు మాత్రమే అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. సాధారణ ప్రజల నుంచి మేధావుల నుంచి పెద్దగా వ్యతిరేకత రావడం లేదు. మార్పుల్లో వారు కూడా పాలు పంచుకుంటున్నారు. అంటే పదేళ్లలో తెలంగాణ ప్రజల సాంస్కృతిక వారసత్వం నిలబడేలా కేసీఆర్ నిర్ణయాలు తీసుకోలేదని అనుకోవచ్చు. పదేళ్ల తర్వాత రేవంత్ ప్రభుత్వం నిజమైన తెలంగాణ సాంస్కృతిక అస్థిత్వాన్ని కాపాడే ప్రయత్నం ప్రారంభించిందని అంచనా వేయవచ్చు.

# భానుడి ఉగ్రరూపం

ఇక ఢిల్లీలో గతంలో 2002 లో 49.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా బుధవారం నమోదైన ఉష్ణోగ్రత దాన్ని అధిగమించిందని భారత వాతావరణ శాఖ రీజినల్ హెడ్ కుల్దీప్ శ్రీవాస్తవ తెలిపారు. మరోవైపు రాజస్థాన్ నుంచి వీచే బలమైన వేడి గాలుల కారణంగా ఢిల్లీలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వెల్లడించారు.

ఇక సాధారణం కంటే 9 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని పేర్కొన్నారు.ఇక ఎడారి రాష్ట్రమైన రాజస్థాన్‌లో ఎండలు బెంబేలెత్తిస్తున్నాయి. రాజస్థాన్‌లోని ఫలోడిలో 51 డిగ్రీలు, 50.8 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు హర్యానాలోని సిర్సాలో 50.3 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. అరేబియా సముద్రం నుంచి తేమతో కూడిన గాలుల కారణంగా దక్షిణ రాజస్థాన్‌లోని బార్మర్, జోధ్‌పూర్, ఉదయపూర్, సిరోహి, జలోర్? వంటి ప్రాంతాల్లో బుధవారం 4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత తగ్గిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. భారీ ఉష్ణోగ్రతల కారణంగా బుధవారం దేశంలోని వాయువ్య ప్రాంతాలకు భారత వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో 50 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వేడిగాలులు కూడా వీచే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించింది. బుధవారం నుంచి ఢిల్లీతో సహా పలు ప్రాంతాల్లో వేడిగాలులు, అత్యంత వేడిగాలుల పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. ముంగేశ్‌పూర్, నరేలా ప్రాంతాల్లో మంగళవారం 49.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

# ఓటమికి కారణాలు వెతుక్కుంటున్న వైసీపీ

తారుమారు అయిన సందర్భాలు కోకొల్లలు. దీంతో కౌంటింగ్ పై సీరియస్ గా దృష్టిపెట్టాలని నేతల్ని చంద్రబాబు కోరారు. ఇందుకోసం ఎల్లుండి 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ నియోజక వర్గాల చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లతో సమావేశం కావాలని ఆయన నిర్ణయించారు.

అలాగే జూన్ 1న జోనల్ స్థాయిలో కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ ఇవ్వబోతున్నారు. ఈ రెండు కార్యక్రమాలు చాలా కీలకమని చంద్రబాబు భావిస్తున్నారు.అలాగే పోస్టల్ బ్యాలెట్ విషయంలో నెలకొన్న భిన్నాభిప్రాయాలు, అంచనాల నేపథ్యంలో కౌంటింగ్ లో అప్రమత్తంగా ఉండాలని టీడీపీ నేతలకు చంద్రబాబు సూచించారు.

రాష్ట్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లపై ఇప్పటికే వైసీపీ విమర్శలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు విమర్శల్ని తిప్పికొట్టాలని నేతల్ని చంద్రబాబు ఆదేశించారు. వైసీపీ నేతలు ఓటమికి కారణాలు వెతుక్కుంటున్నారని చంద్రబాబు పేర్కొన్నారు

. అందుకే ఈసీ, పోలీసులపై విమర్శలు చేస్తున్నారన్నారు. అటు కౌంటింగ్ రోజు పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయాలని ఈసీని కోరాలని టీడీపీ నిర్ణయించింది. ఈ మేరకు ఈసీ, డీజీపీకి లేఖ రాయనున్నారు. రాష్ట్రంలో 175 సీట్లకు గానూ, 130 ఎన్నికల పరిశీలకులనే నియమించడం పట్ల చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన నియోజకవర్గాలకూ పరిశీలకుల్ని నియమించాలని ఈసీని కోరనున్నారు. నేటి నుంచి ఉండవల్లి ఇంట్లోనే ఉంటూ కౌంటింగ్ ప్లాన్ ను చంద్రబాబు పర్యవేక్షించనున్నారు.

# ఏపీలో కాకరేపుతున్న పోస్టల్ పంచాయితీ

తిరస్కరించవచ్చంటూ ఈసీ సూచించింది. అలాగే డిక్లరేషన్‌పై ఓటర్లు సక్రమంగా సంతకం చేయకపోయినా, లోపభూయిష్టంగా ఉన్నా తిరస్కరించవచ్చని తెలిపింది. అంతేతప్ప ఆర్వో సంతకానికి, బ్యాలెట్ చెల్లుబాటుకి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఈసీ నిర్ణయంపై అధికార వైసీపీ నేతలు తీవ్ర అభ్యంతరం చెబుతున్నారు. ఎన్డీఏ నేతల విజ్ఞప్తి తర్వాత ఈసీ నిబంధనలు మార్చడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కింపుపై ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా ఇచ్చిన ప్రత్యేక గైడ్ లైన్స్‌పై అభ్యంతరం తెలిపారు.

### ఎక్కడా లేనిది ఇక్కడే ఎందుకు?

గెజిటెడ్ అధికారం సంతకం పెట్టి స్టాంప్ వేయాలని గతంలో చెప్పారని, ఇప్పుడు కొత్తగా స్టాంప్ వేయకపోయినా సరే ఆమోదించాలని ఎలా చెబుతారని మాజీ మంత్రి పేర్ని నాని అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేనిది ఇక్కడే ఎందుకు తీసుకొచ్చారని ఆయన ప్రశ్నించారు. ఈసీ ఇచ్చిన ఆదేశాలు గొడవలకు దారి తీసే అవకాశం ఉందని, ఈ నిబంధనలపై పునరాలోచించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల కమిషన్‌లో లేని సడలింపులతో కూడిన మార్గదర్శకాలు జారీ చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వైసీపీ నేతలు రాష్ట్ర ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ఇక కౌంటింగ్ కేంద్రాల్లో అధికార ప్రతిపక్షాల మధ్య ఎన్ని యుద్ధాలు చూడాల్సి ఉంటుంది. అభ్యంతరాలతో ఓట్ల లెక్కింపు అంత సులువుగా, వేగంగా జరగదనే వాదన వినిపిస్తోంది.

### ఓట్ల లెక్కింపు చుక్కలే.!

సాధారణంగా ఓట్ల లెక్కింపు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతో ప్రారంభం అవుతుంది. పోస్టల్ బ్యాలెట్ పూర్తయిన తరువాత ఈవీఎం కంట్రోల్ యూనిట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం అవుతుంది. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు, కంట్రోల్ యూనిట్ లెక్కింపునకు 30 నిమిషాల సమయం ఉంటుంది. పోస్టల్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లను వేర్వేరుగా లెక్కించినా ఫలితాలు లెక్కింపు వేగంగా చేపట్టడం అంత సులువు కాదు. అధికారుల లెక్కల ప్రకారం ఈవీఎంలు ఒక్కో రౌండు లెక్కించడానికి సగటున 25 నిమషాల సమయం పట్టవచ్చు. కొన్ని రౌండ్లు 25 నిమిషాలలోపే పూర్తయ్యే అవకాశం ఉంది.

### అర్ధరాత్రి దాటాకే క్లారిటీ

ఒక్కో నియోజకవర్గం ఈవీఎంల లెక్కింపునకు 8 నుంచి 10 గంటల సమయం పడుతుంది. మధ్యాహ్నం భోజన విరామం ఒక గంట సమయం తీసివేస్తే సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు కంట్రోల్ యూనిట్ల లెక్కింపు జరుగుతుంది. బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు మరో రెండు నుంచి మూడు గంటలు సమయం పడితే రాత్రి 11 గంటలకు కూడా లెక్కింపు పూర్తయ్యే అవకాశాలు లేవు. కొన్ని నియోజకవర్గాల్లో హెూరాహెూరీ పోటీ ఉండే అవకాశం ఉండడంతో వాటిలో చివరి రౌండు ముగిసే వరకు ఫలితం తేలని పరిస్థితి ఉంటుంది. కౌంటింగ్ ప్రక్రియ అంతా పూర్తి చేసి తుది ఫలితాలు రావడానికి అర్ధరాత్రి అయ్యే అవకాశం ఉంది.

### ఆర్వోలదే బాధ్యత

పోస్టల్ బ్యాలెట్లు చెల్లకపోతే ఆ బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ (కేఆర్సీ) అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లు చెల్లకపోవడం ఎన్నికల ప్రక్రియలో లోపంగా పరిగణించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు. గంటల తరబడి క్యూలైన్లో నిలబడి ఉద్యోగులు బాధ్యతగా ఓటు వేశారని, ఆ ఓటు చెల్లదంటే ఆ బాధ్యత ఎవరు తీసుకుంటారని ప్రశ్నించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను సరళతరం చేయాల్సిన అవసరం ఉందని సూర్యనారాయణ డిమాండ్ చేశారు.

# అసలు ప్రభుత్వం ఉందా.?

ముఖ్యమంత్రి జాడేదని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో తిరగడం తప్ప ఎన్ని ఎకరాలకు విత్తనాలు అవసరమో లెక్క లేదా.? అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం అమ్ముకుందామంటే కొనేవాడు లేక రైతులు ఇబ్బందులు పడ్డారని, విత్తనాలు కొందామంటే ప్రస్తుతం అమ్మేవాడు లేక రైతులు అవస్థలు పడుతున్నారని కేటీఆర్ విమర్శించారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాలన పూర్తిగా పడకేసిందని చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనం ఇంకేం కావాలని కేటీఆర్ ప్రశ్నించారు. సాగునీరు ఇవ్వడం చేతకాక పంటలను ఎండగట్టారని, ఇప్పుడు విత్తనాలు అందించే విజన్ కూడా లేదా అని దుయ్యబట్టారు. గడిచిన 10 ఏళ్లలో రైతులకు 10 నిమిషాల్లో విత్తనాలు అందించామని, ప్రస్తుతం 10 గంటలపాటు పడిగాపులు పడిన అందించలేరా అంటూ కేటీఆర్ అసహనం వ్యక్తం చేశారు. రంగారెడ్డి నుంచి కామారెడ్డి దాకా రైతులకు విత్తనాలు కష్టాలు తప్పడం లేదని, ఇంకెన్నాళ్లపాటు ఈ కన్నీళ్లు అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దేశంలోని ప్రజల కడుపు నింపే స్థాయికి ఎదిగిన తెలంగాణ ప్రస్తుతం అన్నదాతకే తిండి తిప్పలు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సరిపడా విత్తనాలు స్టాక్ తెప్పించాలని, బ్లాక్ మార్కెట్ కు తరలించకుండా కళ్లెం వేయాలని కేటీఆర్ ప్రభుత్వానికి సూచించారు. అన్నదాతలను అరిగోస పెట్టకుండా చూడాలని కోరిన కేటీఆర్ లేకపోతే రైతుల సంఘటితశక్తిలో ఉన్న బలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చవి చూడక తప్పదని హెచ్చరించారు.

# బైక్ అంటే బాబు, స్కూటీ అంటే పాప

ఇలా ముక్కుపచ్చలారని చిన్నారులను కన్నవారి దగ్గర నుంచి మాయ మాటలు చెప్పి తీసుకొచ్చి విక్రయిస్తున్నారు.

### కోట్లలో బిజినెస్

రాచకొండ కమిషనరేట్ పరిధిలో వెలుగులోకి వచ్చిన చిన్నపిల్లల అమ్మకాల దందా కేసు చిన్నది కాదు. వీళ్లకు భారీ స్థాయిలో నెట్ వర్క్ ఉంది. దేశవ్యాప్తంగా ఎక్కడెక్కడి నుంచో చిన్నారులను తీసుకొచ్చి విక్రయాలు జరుపుతున్నారు. ఈ కేసులో కేంద్రబిందువుగా ఉన్న ఆర్ఎంపీ శోభారాణి మాస్టర్ ప్లాన్ తెలిసి పోలీసులే షాక్ తిన్నారు. తన ఇల్లు, క్లినిక్‌ను కేంద్రంగా చేసుకొని కోట్ల బిజినెస్ చేశారామె. కాసుల ఆశ చూపి కన్నవారికి, పిల్లల ఆశ చూపి కొన్న వారిని నిలువునా ముంచేసింది.

### కోడ్ లాంగ్వేజ్‌లో దందా

పిల్లల విక్రయం అంత ఆషామాషీగా చేయలేదు శోభారాణి. ఎక్కడిక్కడ తన ముఠా సభ్యులను పెట్టుకొని నడిపించారు. దీనికోసం ఓ కోడ్ లాంగ్వేజ్‌ను కూడా ఉపయోగించారు. బైక్ అంటే బాబు అని అర్థం. ఆడపిల్ల కావాలంటే స్కూటీ కావాలని అడగాలట. అది కూడా ఎవరి వెళ్తే వాళ్లకు ఈ విషయాలు చెప్పరు. తెలిసిన వారి ద్వారానే వెళ్లాలి అప్పుడే గుట్టు వీడుతుంది.

### స్వచ్ఛంద సంస్థ స్టింగ్ ఆపరేషన్

ఈ దందాను వెలుగులోకి తీసుకొచ్చిన స్వచ్ఛంద సంస్థ అదే పని చేసింది. ఆ టీంలోని ఓ మహిళ తమకు తెలిసిన వారికి బిడ్డ కావాలంటూ అప్రోచ్ అయ్యారు. నిజంగానే వీళ్లకు అవసరం ఉందని అనుకున్నప్పుడే శోభారాణి లైన్‌లోకి వచ్చారు. అప్పటి వరకు ఎక్కడ కూడా చిన్నారుల ప్రస్తావన రాకుండానే బేరాలు సాగాయి. బైక్ కావాలంటై ఏడు లక్షలు ఇవ్వాలని స్కూటీ కావాలంటే ఆరు లక్షలు ఇచ్చుకోవాల్సి ఉంటుందని చెప్పారామె.

### ఇంట్లో బంధించిన ముఠా

అన్ని అనుకున్న తర్వాత అడ్వాన్స్ కింద 20 వేలు అడిగారు. వాళ్లు మాత్రం పది వేలు ఆన్‌లైన్ పంపించారు. దీంతో నమ్మకం కుదిరిన తర్వాత శోభారాణి ఇంటికి పిలిచి పాపను అప్పగించింది. ఆ పాపకు సంబంధించిన వారెవరూ అక్కడ లేరు. అన్ని వివరాలు గుచ్చి గుచ్చి అడుగుతుంటే స్వచ్ఛంద సంస్థ సిబ్బందిని గదిలో పెట్టి బంధించింది శోభారాణి. ఇవన్నీ స్టింగ్ ఆపరేషన్‌లో బహిర్గతం అయ్యాయి. అంత కంటే ముందే శోభారాణి ఇంటిని చుట్టుముట్టిన స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఒక్కసారిగా మెరుపుదాడి చేశారు.

చివరకు అసలు విషయాన్ని పోలీసులకు చెప్పి గుట్టు విప్పారు. అయితే ఒక్క చిన్నారిని రక్షించినట్టు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అనుకున్నారు. కానీ శోభారాణి ఆమెతో ఉన్న ఇతర నిందితులను విచారిస్తే మరో 50 మంది వరకు విక్రయించినట్టు పేర్కొన్నారు.శోభారాణి అండ్ ముఠా చెప్పే విషయాలు విన్న పోలీసులు షాక్ తిన్నారు. 50 మందిలో 16 మంది చిన్నారుల వివరాలు చెప్పారు. వాళ్లంతా హైదరాబాద్ చుట్టుపక్కల, తెలుగు రాష్ట్రాల్లో ఉన్నందు అందర్నీ రప్పించారు. చిన్నారులను స్వచ్ఛంద సంస్థకు అప్పగించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా దత్తత తీసుకున్న దంపతులపై కూడా కేసులు పెట్టారు. ఇలా కేసులు పెట్టడంతోపాటు ఇన్నాళ్లు పెంచుకున్న చిన్నారులను తీసుకెళ్లిపోవడంతో వారంతా బోరున విలపించారు. చిన్నారులను కన్నవారి వివరాలు దొరికితే వాళ్లకు అప్పగించాలని లేకుంటే ఇప్పటికే పెంచుకుంటున్న వారికి ఇచ్చేయాలని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అభ్యర్థిస్తున్నారు. దీనికి అవసరమైన ప్రక్రియను అనుసరించి చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. లేకుంటే పిల్లలు మళ్లీ అనాథలు అవుతారని అంటున్నారు.

# కాంగ్రెస్‌తో పర్మినెంట్ పెళ్లేమీ కాలేదు

ప్రస్తుతానికి బీజేపీని ఓడించడమే మా లక్ష్యం. ప్రస్తుతం నియంతృత్వం, గూండాగిరిని అంతం చేయడమే మా పాలన లక్ష్యం' అన్నారు. ఢిల్లీలో 7 లోక్ సభ స్థానాల్లోనే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నట్లు తెలిపారు. పంజాబ్‌లో మాత్రం కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రత్యర్థులుగా బరిలోకి దిగాయని గుర్తు చేశారు. పంజాబ్‌లో బీజేపీకి ఎలాగూ మనుగడ లేదన్నారు.

### రాజీనామా చేసే ప్రసక్తి లేదు

మద్యం పాలసీ కేసులోని మనీ లాండరింగ్ వ్యవహారంలో తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే ప్రసక్తి లేదని కేజ్రీవాల్ పునరుద్ఘాటించారు. అయితే తాను సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ మాత్రమే కోరుకుంటోందన్నారు. బీజేపీ ముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వస్తే మాత్రం దేశంలో ప్రముఖ రాజకీయ నేతలంతా జైళ్లలోకి వెళ్లడం ఖాయమన్నారు. ఇంకా చెప్పాలంటే పుతిన్ సారథ్యంలో రష్యాలో పరిస్థితి ఎలా ఉందో దాదాపు అదే పరిస్థితి భారత్‌లో వస్తుందన్నారు. తమ పార్టీకి చెందిన నేతలు సత్యంద్ర జైన్, మనీష్ సిసోడియాలు బీజేపీలో చేరితే వెంటనే బెయిల్ వస్తుందని బీజేపీ నేతల నుంచి సందేశాలు వెళ్లినట్లు తన వద్ద సమాచారం ఉందన్నారు. స్వాతి మాలివాల్ ఘటనపై స్పందించేందుకు కేజ్రీవాల్ నిరాకరించారు. బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ రాజకీయ జీవితం ముగిసిపోతుందని జోస్యం చెప్పారు. అమిత్ షా ప్రధాని కావడం ఖాయమన్నారు.

# రాజా సింగ్‌కు మరోసారి బెదిరింపు కాల్స్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు మరోసారి టెర్రరిస్టుల నుంచి బెదిరింపలు వచ్చాయి. పాకిస్తాన్ నెంబర్ల నుంచి పదే పదే బెదిరింపులు రావడంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. అన్ని నెంబర్లు పాకిస్తాన్ నుంచి వచ్చినట్లుగా తెలుస్తోంది. ఓ ఫోన్ నెంబర్‌కు టెర్రరిస్టు ఫోటో కూడా ఉంది. రాజాసింగ్‌కు బెదిరింపులు రావడం ఇదే మొదటి సారి కాదు. ఇప్పటికే అనేక సార్లు వచ్చాయి. కరుడుగట్టిన హిందూత్వ వాదిగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసే రాజాసింగ్ కు ఉగ్రవాదుల నుంచి తరచూ బెదిరింపులు వస్తూంటాయి. గతంలో కూడా ఇలా బెదిరింపులు రావడంతో పోలీసులు ఆరా తీశారు. పాతబస్తీకి చెందిన ఓ యువకుడు గల్ఫ్ దేశాల్లో ఉపాది పొందుతూ అక్కడ నుంచి రాజాసింగ్ కు బెదిరింపు కాల్స్ చేశారని గుర్తించారు. రాజాసింగ్ కు టెర్రరిస్టుల నుంచి ముప్పు ఉండటంతో గతంలో భద్రత కల్పించారు. ఎమ్మెల్యేగా ఆయనకు భద్రత ఉంటుంది. అయితే ఆయనకు ఉన్న ముప్పు కారణంగా ఇంకా ఎక్కువ భద్రత కల్పించాలని కోరుకుంటున్నారు. కానీ పోలీసులు మాత్రం పెద్దగా పట్టించుకోవం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు తనకు ఓ పాత వాహనాన్ని కేటాయించారని అది ఎక్కడ పడితే అక్కడ ఆగిపోతుందని రాజాసింగ్ చెబుతూ ఉంటారు. ఆ వాహనం వల్ల రోడ్డుపై చతాలా సార్లు నిలిచిపోయి నడుచుకుంటూ పోవాల్సి వచ్చిందని కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. రాజాసింగ్ గతంలో ఓ వర్గంపై చేసిన వ్యాఖ్యలతో ఆయనపై బీజేపీ సస్పెన్షన్ వేటు వేసింది. తర్వాత కూడా ఆయన అలజడి రేపడంతో అప్పుడు ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఆయనపై పీడీ యాక్ట్ నమోదు చేసింది. చాలా రోజులు జైల్లో ఉన్న తర్వాత కోర్టు నుంచి ఊరట పొంది బయటకు వచ్చారు. నామినేషన్ల చివరి క్షణంలో ఆయనపై బీజేపీ సస్పెన్షన్ ఎత్తివేసి గోషామహల్ టిక్కెట్ ను మరోసారి ఇచ్చింది. మూడో సారి ఆయన భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. బీజేపీ తరపున పలు రాష్ట్రాల్లో చురుకుగా ప్రచారం చేసే రాజాసింగ్ తనకు తెలంగాణ ప్రభుత్వం మరింత భద్రత కల్పించాలని కోరుతున్నారు.

# రాష్ట్ర చిహ్నాం తుది రూపుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

తీసుకుంటోంది. ఈ వేడుకలకు చీఫ్ గెస్ట్‌గా కాంగ్రెస్ పార్టీ మాజీ అధినేత్రి, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ హాజరు కావడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మేరకు దేశ రాజధానిలో ఆమెతో భేటీ అయ్యారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలకు హాజరు కావాలంటూ ఆహ్వానించారు. దీనికి సోనియా గాంధీ సానుకూలంగా స్పందించారు. ఇవే ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం కొత్త లోగోను ఆవిష్కరించబోతోంది. దీనికోసం రేవంత్ రెడ్డి ఇప్పటికే కసరత్తు పూర్తి చేశారు. లోగోతో పాటు తెలంగాణ రాష్ట్ర గీతాన్నీ విడుదల చేస్తారు అదే రోజున. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో అందె శ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గేయంగా ఖరారు చేసింది ప్రభుత్వం. దీనికి ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఎంఎం కీరవాణి సంగీతాన్ని సమకూర్చుతున్నారు.తెలంగాణ లోగోను ఖరారు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా నేడు ఓ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసంలో ఈ భేటీ ఏర్పాటైంది. మంత్రి జూపల్లి కృష్ణారావు, శాసన మండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరామ్, ఈ లోగోను డిజైన్ చేసిన రుద్ర రాజేశం ఇతరులు ఇందులో పాల్గొన్నారు. రాచరికపు ఆనవాళ్లు లేకుండా ప్రజల పోరాటం, త్యాగాలు ప్రతిబింబించేలా చిహ్నాన్ని రూపొందించాలనేది రేవంత్ రెడ్డి ఉద్దేశం. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అధికారిక చిహ్నానికి బదులుగా కొత్త ఎంబ్లమ్‌ను వినియోగిస్తారు ఇకపై. దీనికి సంబంధించిన మూడు లోగోలను ప్రభుత్వం వడపోసింది. ఇందులో ఒకదాన్ని ఎంపిక చేయాల్సి ఉంది.ఈ మూడు చిహ్నాలకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. లోగో పైభాగం మధ్యలో మూడు సింహాల ముద్ర ఉంటుంది. కింది భాగంలో చార్మినార్ కనిపిస్తుంది. దాని చుట్టూ తెలంగాణ ప్రభుత్వం అనే అక్షరాలు నాలుగు భాషల్లో అంటే హిందీ, ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో ఉంటాయి. మధ్యలో పూర్ణకుంభం చుట్టూ బంగారు రంగు ఆకులు డిజైన్ చేశారు. లోగో పైభాగం మధ్యలో మూడు సింహాల ముద్ర ఉంటుంది. కింది భాగంలో ట్యాంక్‌బండ్‌లో ఉండే గౌతమ బుద్ధుడి విగ్రహం కనిపిస్తుంది. దాని చుట్టూ తెలంగాణ ప్రభుత్వం అనే అక్షరాలు మూడు భాషల్లో అంటే హిందీ, ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో ఉంటాయి. మధ్యలో తెలంగాణ రాష్ట్ర మ్యాప్, అందులో పూర్ణకుంభం చుట్టూ బంగారు రంగు ఆకులు డిజైన్ చేశారు. లోగో పైభాగం మధ్యలో మూడు సింహాల ముద్ర ఉంటుంది. దాని చుట్టూ తెలంగాణ ప్రభుత్వం.. అనే అక్షరాలు మూడు భాషల్లో అంటే హిందీ, ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషల్లో ఉంటాయి. మధ్యలో పైభాగంలో నీలం రంగులో ఆరు ఆకులు, కింది భాగంలో పారిశ్రామిక ప్రగతిని సూచించే చక్రాన్ని పొందుపరిచారు. ఈ మూడింట్లో తొలి/మలి డిజైన్లల్లో ఒకటి ఖరారు కావొచ్చని తెలుస్తోంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనాలు

కన్వర్జెన్సీ ఇన్నోవేషన్ ల్యాబ్ సహాయం తీసుకున్నామని, అనంత్, శ్రీనివాస్ సహాయంతో రాష్ట్రవ్యాప్తంగా ట్యాపింగ్ చేశామన్నారు. ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేస్తున్న వాళ్ళ డబ్బులు ఎప్పటికప్పుడు పట్టుకున్నామన్నారు.

### ఆయన ఆదేశాలలో ఫోన్ ట్యాపింగ్ ఆపేశాం

పట్టుకున్న డబ్బు మొత్తాన్ని ఎవరికి అనుమానం రాకుండా హవాలా నగదు అంటూ రికార్డులలో చూపించామన్నారు. ఇక తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన మరుసటిరోజు నుండి ఫోన్ ట్యాపింగ్ ను ఆఫ్ చేశామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ట్యాపింగ్ మొత్తాన్ని ఆపివేయాలని ప్రభాకర్ రావు ఆదేశించారన్నారు. ఆయన ఆదేశాలతో 50కొత్త హార్డ్ డిస్క్ లను తీసుకువచ్చి, పాత వాటి స్థానంలో కొత్త హార్డ్ డిస్క్ లను ఫిక్స్ చేశామని పేర్కొన్నారు.

### ఆ డిస్కులు, డేటా అంతా మూసీలో

17హార్ట్ డిస్క్ లలో అత్యంత కీలకమైన సమాచారం ఉండడంతో వాటిని కట్టర్ల సహాయంతో కట్ చేసి ధ్వంసం చేశామని పేర్కొన్నారు. సిడిఆర్ తో ఐడిపిఆర్ డేటా మొత్తాన్ని కూడా కాల్చివేశామన్నారు. ల్యాప్ ట్యాప్ లు, పెన్ డ్రైవ్ లు, హార్ట్ డిస్క్ లలో ఉన్న డేటా మొత్తాన్ని ఫార్మాట్ చేశామని వెల్లడించారు. ఆపై ధ్వంసం చేసిన హార్డ్ డిస్క్ లు, తదితరాలను నాగోల్, ముసరాంబాగ్ సమీపంలోని మూసీనదిలో పారేశాం అన్నారు.

### బేగంపేట నాలాలో మొబైల్ ఫోన్లు, పెన్ డ్రైవ్‌లు

తాము ఉపయోగించిన మొబైల్ ఫోన్లు, పెన్ డ్రైవ్ లు బేగంపేట నాలాలో పారేశామని పేర్కొన్నారు. ప్రభాకర్ రావు రాజీనామా చేసి వెళ్ళిపోతూ ఫోన్ టాపింగ్ కు సంబంధించిన సమాచారాన్ని ధ్వంసం చేయాలని సూచించారని, ఆయన ఆదేశాలతోనే అలా చేశామన్నారు. ప్రస్తుతం ప్రణీత్ రావ్ వాంగ్మూలంలో పేర్కొన్న సమాచారం తెలంగాణ రాష్ట్రంలో దుమారం రేపుతుంది.

# విత్తన వేరుశెనగ పంపిణీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

**సత్యసాయి జిల్లా** రాయితీపై వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి అరుణ బాబు ఈరోజు పుట్టపర్తి వ్యవసాయ అధికారి కార్యాలయం ఏనుములపల్లి నందు రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ప్రత్ ఏటా రైతులకు అందించే రాయితీని ఈ సంవత్సరం కూడా అందిస్తున్నామని రైతు వాటా 60% చెల్లిస్తే 40% ప్రభుత్వం భరిస్తుందని ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కలెక్టర్ అరుణ్ బాబు తెలియజేశారు , ఈకార్యక్రమనీ లో ఏపీ సీడ్ కార్పొరేషన్ ఎండి శివ ప్రసాద్ పాల్గొన్నారు

# పుష్ప-2... సూసేకి అగ్గిరవ్వ పాట విడుదల




## శ్రేయా ఘోషాల్ గానంతో..దేవిశ్రీప్రసాద్ సంగీతం

అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న భారీ సీక్వెల్ 'పుష్ప 2' ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రంలోని తొలిపాట విడుదలై ఇప్పటికే రికార్డులు సృష్టిస్తుండగా.. ఇప్పుడు రెండో సాంగ్ కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి ఉంటాడే నా సామి..' అంటూ సాగే కపుల్ సాంగ్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. పుష్ప.. పుష్పరాజ్ .. నీయవ్వ తగ్గేదే లే' అంటూ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గడ్డం కింద చెయ్యి పెట్టి అడ్డంగా తిప్పితే.. వరల్డ్ షేకయింది. పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైర్' అంటే స్టార్స్ అందరూ ఫైర్ లెక్క ఫీలయ్యారు. ఇప్పుడు 'పుష్ప'కు కంటిన్యూగా రాబోతోన్న 'పుష్ప 2: ది రూల్'పై ఆకాశమే అవధి అన్నట్లుగా అంచనాలున్నాయంటే.. 'పుష్ప' ఎలా ప్రేక్షక హృదయాలను దోచుకున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే విడుదలైన 'గ్లింప్స్, టీజర్, పుష్ప పుష్ప సాంగ్' యూట్యూబ్‌లో ఆల్ టైమ్ రికార్డులను నెలకొల్పగా.. ఇప్పుడు మరో ట్రీట్ ఇచ్చారు మేకర్స్. 'పుష్ప 2: ది రూల్' నుంచి కపుల్ సాంగ్ 'సూసేకి అగ్గిరవ్వ మాదిరి వుంటాడే నా సామి' లిరికల్ సాంగ్‌ను మేకర్స్ వదిలారు. ఈ పాటకు సంబంధించి ఇప్పటికే విడుదల చేసిన చిన్న ప్రోమో ఎలా వైరల్ అయిందో తెలిసిందే. మేకింగ్ విజువల్స్‌తో వచ్చిన ఈ కపుల్ సాంగ్.. 'నా సామి' పాటను బీట్ చేసేలా రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కంపోజ్ చేశారు. అంతకుమించి అనేలా ఆస్కార్ విజేత చంద్రబోస్ సాహిత్యం అందించారు. అద్భుతమైన సాహిత్యంతో వచ్చిన ఈ పాటను 5 భాషల్లోనూ ప్రముఖ గాయని శ్రేయా ఘోషల్ పాడటం మరో విశేషం. ఈ పాట మేకింగ్ విజువల్స్ చూస్తుంటే.. ఐ ఫీస్ట్ అన్నట్లుగా ఉంది. అల్లు అర్జున్, రష్మికా మందన్నా మరోసారి తమ డ్యాన్స్‌తో దుమ్మురేపారనేది అర్థమవుతోంది.

ఈ పాటతో 'పుష్ప 2: ది రూల్'పై క్రేజ్ డబులైంది. పుష్ప 2: ది రూల్'తో మరోసారి ప్రపంచంలోని సినిమా అభిమానులంతా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటవిశ్వరూపాన్ని చూడబోతున్నారు.

# పుష్ప-2లో తృప్తి డిమ్రితో ఐటమ్ సాంగ్

## మరో సీరియల్ ఉంటుందంటూ టాక్




పుష్ప-2 చిత్రం విడుదలకు ముందే అనేక సంచలనాలు వస్తున్నాయి. ఈ చిత్రంలో పాటలు శ్రేయాఘోషాలు పాడగా..ఐటమ్ సాంగ్ కోసం తృప్తి డిమ్రిని తీసుకుని వచ్చే ప్రయటత్నాలు సాగుతున్నాయని సమాచారం. మరో విశేషమేమంటే పార్ట్-3 కూడా ప్లాన్ చేస్తున్నారని టాక్. ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం 'పుష్ప 2'.. గతంలో బ్లాక్ బస్టర్ హిట్ అయిన 'పుష్ప' సినిమాకు సీక్వెల్ గా ఈ సినిమా తెరకెక్కుతుంది. మైత్రి మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోన్న ఈ చిత్రాన్ని ఆగస్ట్ 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉంటే ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగల్ రిలీజ్ చేశారు. పుష్ప.. పుష్ప.. అంటూ సాగే ఈ పాట ప్రేక్షకుల్ని విపరీతంగా ఆకట్టుకుంది. ఏకంగా 100 మిలియన్ వ్యూస్ సాధించింది. ఇదిలా ఉంటే బుధవారం ఈ సినిమా నుంచి సెకండ్ సింగల్ రిలీజ్ అయ్యింది. స్టార్ సింగర్ శ్రేయ ఘోషల్ పాడిన ఈ కపుల్ సాంగ్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుంది అని మేకర్స్ చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా క్లైమాక్స్ చిత్రీకరణ జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో మేకర్స్ ఊహించని ట్విస్ట్ ఇవ్వనున్నట్లు సమాచారం. పుష్ప 3 కి సంబంధించి సమాచారం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ సినిమాలో అదిరిపోయే ఐటెం సాంగ్ కూడా ప్లాన చేస్తున్నారని టాక్ నడుస్తోంది. యానిమల్ బ్యూటీ తృప్తి డిమ్రి ఈ సాంగ్‌లో ఆడిపాడనున్నారని వార్తలు వస్తున్నాయి. త్వరలోనే సుకుమార్ ఈ పాటను కూడా షూట్ చేసే అవకాశం ఉంది. అయితే పుష్ప-3 కూడా ఉంటుందని చాలాకాలంగా టాక్ నడుస్తోంది. తాజాగా సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు దాని గురించే అని టాక్. అల్లు అర్జున సరసన రష్మిక మందన్నా నటిస్తోన్న ఈ చిత్రంలో ఫవాద్ ఫాజిల్, సునీల్, అనసూయ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# మహారాణిగా వస్తోన్న బాలీవుడ్ నటి కాజోల్



బాలీవుడ్ నటి కాజోల్ కీలక పాత్రలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'మహారాజ్ఞి'. చరణ్‌తేజ్ ఉప్పల పాటి దర్శకుడు. ప్రభుదేవా, సంయుక్త, నసీరుద్దీషా, జిషుసేన్ గుప్త, ఆదిత్య సీల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మంగళవారం ఈ చిత్ర టీజర్ విడుదలైంది. సినిమాకు సంబంధించిన పాత్రలను పరిచయం చేస్తూ విడుదల చేసిన ఈ టీజర్‌లో కాజోల్ యాక్షన్‌తో అదరగొట్టారు. హిందీతో పాటు, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.

# త్వరలోనే మోక్షజ్ఞ ఎంట్రీ

**- నందమూరి బాలకృష్ణ వెల్లడి**



దివంగత నటుడు నందమూరి తారక రామారావు నటవారసత్వాన్ని కొనసాగిస్తూ.. అభిమానులకు కావాల్సిన వినోదాన్ని అందించడంలో ఫుల్ బిజీగా ఉన్నాడు బాలకృష్ణ. ఈ స్టార్ యాక్టర్ ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో ఎన్‌బీకే 109లో నటిస్తున్నాడని తెలిసిందే. అయితే బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞ సినీరంగ ప్రవేశంపై మాత్రం ఎప్పుడు ఏదో ఒక వార్త చక్కర్లు కొడుతూనే ఉన్నా.. క్లారిటీ మాత్రం మిస్సవుతుంది.చాలా కాలంగా డైలమాలో ఉన్న అభిమానులకు మోక్షజ్ఞ ఎంట్రీ త్వరలోనే ఉండబోతుందంటూ క్లారిటీ ఇచ్చాడు బాలకృష్ణ. విశ్వక్‌సేన్ నటిస్తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు బాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యాడని తెలిసిందే. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. ఇండస్ట్రీలో నాకు మంచి అనుబంధం ఉన్న కొద్దిమందిలో విశ్వక్‌సేన్ ఒకరు. ప్రేక్షకులకు ఏదైనా కొత్తదనంతో కూడిన వినోదం అందించాలని ప్రయత్నిస్తుంటారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ప్రేక్షకులకు పక్కా వినోదాన్ని పంచుతుందని విశ్వసిస్తున్నానన్నాడు. ఇండస్ట్రీకి త్వరలోనే మోక్షజ్ఞ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. విశ్వక్‌సేన్, సిద్దు జొన్నలగడ్డ, అడివిశేష్ లాంటి యాక్టర్లను స్ఫూర్తిగా తీసుకోవాలని నేనెప్పుడూ మోక్షజ్ఞకు చెప్తుంటా. ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా నవతరం కథలను అందించేలా యాక్టర్లు తమను తాము మార్చుకోవాలని సూచించారు. ఆడియెన్స్ త్వరలోనే విశ్వక్‌సేన్, బాలకృష్ణ కాంబోను చూస్తానని.. దీని ప్రకటన కూడా త్వరలో ఉండబోతుందని చెప్పి అభిమానులు, మూవీ లవర్స్‌లో జోష్ నింపుతున్నాడు.

# మహారాజా చిత్రంలో విజయ్ సేతుపతి




పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ఉన్న తమిళ నటుల్లో టాప్‌లో ఉంటాడు విజయ్ సేతుపతి. తమిళం, హిందీ, కన్నడ, మలయాళం, తెలుగు భాల్లో ఓ వైపు హీరోగా.. మరోవైపు నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి మక్కళ్ సెల్వన్ 50 నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి మహారాజా టైటిల్‌తో వస్తోంది. తాజాగా ట్రైలర్ అప్‌డేట్ అందించింది మక్కళ్ సెల్వన్ టీం. నిరీక్షణ దాదాపు ముగిసిపోయింది. మహారాజా ట్రైలర్ రేపు సాయంత్రం 5 గంటలకు రాబోతుందని మేకర్స్ కొత్త పోస్టర్ ఒకటి షేర్ చేశారు మేకర్స్. ముఖంపై గాట్లతో ఉన్న విజయ్ సేతుపతి చేతిలో కత్తి పట్టుకొని స్టన్నింగ్‌గా కనిపిస్తూ సినిమా ట్రైలర్‌పై క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు.ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రక్తపు మరకలతో ఉన్న విజయ్ సేతుపతి చేతిలో కత్తి పట్టుకొని హెయిర్ సెలూన్ ఛైర్‌పై కూర్చున్నాడు. చెవికి పట్టీ కనిపిస్తుండగా.. పక్కనే పోలీసులు కూడా ఉన్నారు. అసలు ఏం జరిగిందనేది సస్పెన్స్‌లో పెట్టేసి సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు డైరెక్టర్. ప్యాషన్ స్టూడియోస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ దర్శకనిర్మాత అనురాగ్ కశ్యప్, మమతా మోహన్ దాస్, నట్టీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు.

# చూడబోతే వారంరోజుల్లోనే పెళ్లి చేసేలా ఉన్నారు

## సోషల్ మీడియా వార్తలపై జాన్వీ కపూర్ వ్యాఖ్య



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ పెళ్లి వార్తలు సోషల్ మీడియాలో తరచూ చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా వీటిపై ఆమె స్పందించారు. 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌లో భాగంగా ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పెళ్లిపై వచ్చిన రూమర్స్‌కు చెక్ పెట్టారు. 'ఇటీవల నా పెళ్లికి సంబంధించిన వార్తలు కొన్ని చదివాను. త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నట్లు రాశారు. పలు ఇంటర్వ్యూల్లో చెప్పిన రెండు, మూడు కథనాలు మిక్స్ చేసి అలా రాశారు. నాకు తెలియకుండానే వారంలో పెళ్లి కూడా చేసేలా ఉన్నారు. నేను ప్రస్తుతం కెరీర్‌పై దృష్టి పెట్టాలనుకుంటున్నా' అని చెప్పారు. దీంతో ఈ వార్తలకు చెక్ పడినట్లు అయింది. ఇక ఇటీవల జాన్వీ పెళ్లిపై ఓ నెటిజన్ పోస్ట్ పెట్టగా.. దానికి ఆమె రియాక్ట్ అయ్యారు. 'ఏదైనా రాస్తారా..' అని రిప్లై పెట్టారు.మరోవైపు జాన్వీ తాజాగా సోషల్‌మీడియా వెబ్‌సైట్ రెడిట్(ఖీ।టటతిబి)లో యూజర్లతో చిట్‌చాట్ చేశారు. ఇందులో ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు ఆమె ఇచ్చిన ఫన్నీ రిప్లై వైరల్‌గా మారింది. 'మనం డేట్‌కు వెళ్దామా? అది మంచి స్టోరీ అవుతుంది' అని ఓ యూజర్ అడగ్గా దానికి జాన్వీ సరదాగా స్పందించారు. 'నువ్వు గొడ్డలితో నరికి చంపేసే హంతకుడివి అయితే ఎలా?' అన్నారు. రెడిట్‌ను తనకంటే తన చెల్లి ఖుషీనే ఎక్కువగా వాడుతుందని చెప్పారు. ఇందులో విశేషాలు చెల్లిని అడిగి తెలుసుకుంటానని జాన్వీ వెల్లడించారు. సోషల్ మీడియా అంటే భయమని ఈ 'దేవర' భామ తెలిపారు. జాన్వీ ప్రస్తుతం 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌తో

# రేవ్ పార్టీ కేసులో నటి హేమకు మరోమారు నోటీసులు



టాలీవుడ్ నటి హేమకు బెంగళూరు పోలీసులు మరోసారి నోటీసులు పంపారు. రేవ్ పార్టీ కేసులో జూన్ 1న విచారణకు హాజరుకావాలంటూ సీసీబీ (అఅః) నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే మే 27 న వైరల్ ఫీవర్ వల్ల తాను విచారణకు రాలేనంటూ, కొంత సమయం కావాలని కోరుతూ బెంగుళూరు పోలీసులకు లేఖ రాసింది హేమ. దానిని పరిగణలోకి తీసుకున్న పోలీసులు మరోసారి హేమకు నోటీసులు జారీ చేశారు. మరి ఈసారి హేమ ఎలా స్పందిస్తారో చూడాలి. బెంగళూరులో జరిగిన ఓ రేవ్ పార్టీలో పలువురు సెలబ్రిటీలతోపాటు నటి హేమ కూడా ఉందని టాక్ రావడంతో ఎలర్ట్ అయిన హేమ ఓ ఫేక్ వీడియో రిలీజ్ చేసి హైదరాబాద్‌లోనే ఓ ఫామ్‌హౌస్‌లో చిల్ అవుతున్నాని తెలిపింది. అయితే అక్కడున్న వారిలో హేమ కూడా ఉందని మాదక ద్రవ్యాలు సేవించిందని ఆ సాయంత్రానికే పోలీసులు నిర్ధారించారు. ఈ మేరకు ఆమెను విచారణకు హాజరు కావాలని సమన్లు జారీ చేసిన సంగతి విధితమే!

# ఫెయిలైన వారికి ఫార్మసీ రిజిస్ట్రేషన్లు: కోట్లల్లో అవినీతి

- 2021-22లో ఫెయిలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు
- ఫార్మసీ ఫెయిల్ అయిన వారికి లంచాలు తీసుకొని రిజిస్ట్రేషన్ చేస్తున్న వైనం
- డిప్యూటీ డైరెక్టర్ రాందన్ అవినీతి అక్రమాలను పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఫార్మసీలో డిప్లొమా ఫెయిలైన విద్యార్థులకు కూడా అక్రమంగా తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో రిజిస్ట్రేషన్ చేశారని తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ మాజీ అధ్యక్షుడు ఎం. సంజయ్ రెడ్డి ఆరోపించారు.ఫార్మసీ పరీక్షల్లో అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణులైన వారికి మాత్రమే రిజిస్టర్డ్ ఫార్మాసిస్ట్‌గా రిజిస్ట్రేషన్ చేయాలని ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) విద్యాచట్టం నిర్దేశిస్తుంది. అందుకు భిన్నంగా రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్‌లో 2021, 2022 సంవత్సరాల్లో ఫెయిల్ అయిన వారికి కూడా రిజిస్ట్రేషన్లు దొడ్డి దారిన చేశారని రాందాన్ 2021-22 మధ్యకాలంలో ఎంతో మంది కి దొడ్డిదారిన 'రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్' సర్టిఫికెట్లు ఇచ్చారని ఆయన ఆరోపించారు. ఆయన రిజిస్ట్రార్ గా లేని టైమ్ లో 2009-2017 వరకు, రిజిస్ట్రార్ గా వున్న టైమ్ 2021-22 లో కూడా, ఫార్మసీ ఫెయిల్ అయిన వారికి రిజిస్ట్రేషన్ చేశారని ఆయన ఆరోపించారు. డ్రగ్స్ కంట్రోల్, డిప్యూటీ డైరెక్టర్ జి రాందాన్ . ఫెయిల్ అయిన వారికి రిజిస్ట్రేషన్ చేయమని అవినీతికి పాల్పడినట్లు తెలిపారు.ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇచ్చిన లెటర్ ఏది. 2009-2022 వరకు రిజిస్ట్రేషన్ చేయమన్న ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లెటర్ లేకుండానే అలాంటప్పుడు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఫార్మసీ ఎడ్యుకేషన్ రెగులేషన్ .ఫార్మసీ చట్టాలు, ఫార్మసీ కళాశాలలు, ఫార్మసీ టీచర్లు, ఫార్మసిస్ట్ లు, యూనివర్సిటీలు తెలంగాణ స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ ఎందుకు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎడ్యుకేషన్ చట్టాన్ని తుంగలో తొక్కి తన ఇష్టారాజ్యంగా దొంగ ఫార్మసిస్ట్ సర్టిఫికెట్లు జారీ చేసి కోట్ల రూపాయల అవినీతికి పాడుపడినట్లు ఆయన పేర్కొన్నారు .ప్రజలను, ప్రభుత్వాన్ని, అధికారులను, మీడియా ప్రతినిధులను ప్రక్క దోవ పట్టిస్తున్న డ్రగ్స్ కంట్రోల్, డిప్యూటీ డైరెక్టర్ జి రాందన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది జూన్ 2, 2014అంటే తెలంగాణ రాష్ట్రం , తెలంగాణ రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ ఏర్పడక ముందు కూడా ఫెయిల్ అయిన వారికి సర్టిఫికెట్లు రిజిస్ట్రేషన్ చేశాడని ఆయన ఒప్పుకున్నాడని ఉన్నతాధికారులు ఆయనపై చర్యలు తీసుకోవాలని కేసు నమోదు చేయాలని కోరారు. కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఆయన తెలిపారు. ఫెయిల్ అయిన వారికి రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తి డ్రగ్స్ కంట్రోల్, డిప్యూటీ డైరెక్టర్ గా మెడికల్ షాప్స్, ఫార్మా కంపెనీలు తెరవడానికి మెడికల్ షాప్స్, ఫార్మా కంపెనీలు తనిఖీలు చెయ్యడానికి. ఈ మధ్య జరుగుతున్న నకిలీ మందుల రైడింగ్స్ లో లంచాలు ఏ స్థాయిలో తీసుకుంటున్నారో గ్రహించాలన్నారు. ఫెయిల్ అయిన వారికి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు జారీ చేస్తే వారు మెడికల్ షాపు లో అజ్ఞానంతో ఒక మందు బదలు ఇంకో మందు ఇస్తే ప్రజల ప్రాణాలకే ప్రమాదం ఎంతైనా ఉందని ఇలాంటి అవినీతి అధికారుల వల్ల ప్రజలు ప్రాణాలు పోవడం ఖాయమని ఇలాంటి అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో ఫార్మసిస్టులు కీలక పాత్ర పోషిస్తారని గుర్తు చేశారు. అలాంటిది అర్హత లేనివాళ్లు ఫార్మసిస్టులుగా చెలామణి అవుతూ ఒక మందుకు బదులుగా వేరేవి ఇస్తే ఎంత ప్రమాదకరమో ఆలోచించాలని కోరారు. ఫెయిలైన వారికి కూడా సర్టిఫికెట్లు ఇచ్చేస్తే ఇక కాలేజీలు, లెక్చరర్లు, నియమనిబంధనలు ఎందుకు.? అనే ప్రశ్న ఉత్పన్నం అవుతున్నదని పేర్కొన్నారు. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంజయ్‌రెడ్డి కోరారు.రాందాన్ లాంటి ఒక్క అవినీతి అధికారుల వ్యక్తి వల్ల మొత్తం ప్రజలు, సమాజమే బ్రష్ట్ పడుతుంది అని ఈ నకిలీ వల్ల ఫార్మసిస్ట్ ల వల్లమన కుటుంబ సభ్యులకు, బంధువులకు, ఫ్రెండ్స్ కు కూడా, మెడికల్ షాపుల్లో నకిలీ మందులిస్తే పెను ప్రాణ ప్రమాదం ఉందని ఈ ఘటనపై విచారణ జరిపించాలని పరీక్షలో ఫెయిల్ అయిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు జారీ చేయడం ఫార్మసీ చట్టం, 1948ని ఉల్లంఘించడమే అన్నారు.ఫార్మసీ కాలేజీల్లో చేరి చదివి ఉత్తీర్ణులైన విద్యార్థులకు నష్టం జరుగుతుంది అని ఇలాంటి చర్యలతో ఫార్మసీ కాలేజీల్లో ఫీజులు కట్టి, కష్టపడి చదివి పాసైన పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాందాన్ వల్ల ఫార్మసీ విద్యావ్యవస్థను నీరుగారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు . దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, అనర్హుల రిజిస్ట్రేషన్ రద్దు చేయడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## ప్లాస్టిక్ రహిత జోన్‌గా

# అమ్రాబాద్ టైగర్ రిజర్వ్

- ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా మార్చేందుకు కార్యాచరణ
- అధికారులతో సమీక్షలో సీఎస్ శాంతికుమారి ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** జూలై నెలాఖరులోగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ను పూర్తిగా ప్లాస్టిక్ రహిత జోన్‌గా మార్చేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులను ఆదేశించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌ను ప్లాస్టిక్ ఫ్రీ జోన్‌గా మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో అటవీ, పంచాయతీరాజ్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సీఎస్ సమావేశమై చర్చించారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై నిషేధం అమలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులను ఆదేశించారు. కాగితపు సంచులు, గుడ్డ/జనపనార సంచులు, విస్తరాకులు మొదలైన పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని నివారించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎ÷-లాస్టిక్ వినియోగాన్ని నివారించి ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడానికి అమ్రాబాద్ అటవీ ప్రాంతంలో అదనపు చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో ప్రచారంతో పాటు పంచాయతీలు, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. టైగర్ రిజర్వ్ ఏరియాలో ఎ÷-లాస్టిక్ వాడకంపై నిషేధం గురించి హైవే వెంట ఉన్న స్థానిక వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని నాలుగు ఆవాసాల్లో నివాసముంటున్న ప్రజలను తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. హరితనిధి కింద ఉన్న నిధులను సంబంధిత వార్షక సంవత్సరంలోనే వినియోగించు కోవాలని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మైసమ్మ దేవాలయంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలని ఎండోమెంట్ శాఖ అధికారులను సీఎస్ సూచించారు. ఈ కార్యక్రంలో అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి వాణీ ప్రసాద్, పంచాతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఖఅఅఈ ఆర్.యం. డోబ్రియాల్, టీఎస్‌పీసీబీ సభ్య కార్యదర్శి బుద్ధ ప్రకాష్ జ్యోతి, కమిషనర్ ఎండోమెంట్స్ హనుమంత రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా

## - కంటైనర్ లో ఊపిరాడక 16 ఎద్దులు మృత్యువాత



**సూర్యాపేట (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అక్రమ పశువుల రవాణా రోజు రోజుకు పెరుగుతోంది. పవిత్రంగా భావించే పశు వులు అక్రమ రవాణాకు గురికావడం ఆందోళన కలిగిస్తోంది. వాటి అక్రమ రవాణా అరికట్టాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయినా ఇంకా అక్కడక్కడ ఈ అక్రమ రవాణా దందా కొనసాగుతోంది . రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పశువుల అక్రమ రవాణా కొనసాగుతూనే ఉంది. ఇలా కొందరు దుర్మార్గులు ఎటువంటి భయం లేకుండా యధేచ్ఛంగా రవాణా చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నారు. వారి డబ్బు ఆశకు పశువులు దారిలో మరణిస్తున్నాయి. ఇలాంటి ఘటనలు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ చోటు చేసుకుంటున్నాయి. సూర్యాపేట జిల్లా మట్టపల్లి మండలంలో విషాదకర ఘటన వెలుగులోకి వచ్చింది. కంటైనర్లో అక్రమంగా తరలిస్తున్న 16 ఎద్దులు ఊపిరాడక మృత్యువాత పడ్డాయి. తమిళనాడుకు చెందిన నలుగురు వ్యక్తులు కంటైనర్‌లో మూగజీవాలను తరలిస్తుండగా మట్టపల్లి చెక్ పోస్టు వద్ద పోలీసులకు పట్టుబడ్డారు. ఈ క్రమంలోనే పోలీసులు వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, ఎద్దులు చనిపోయిన ఈ విషాదఘటన వెలుగులోకి వచ్చింది. కంటైనర్లో మొత్తం 26 ఎద్దులను తరలిస్తున్నారు. వాటిలో ఊపిరాడక 16 ఎద్దులు మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. మరో తొమ్మిది ఎద్దులను నల్లగొండలోని గోశాలకు తరలించారు. కాగా రెండు ఎద్దులకు కాలు విరిగి గాయపడగా పశు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మంగళవారం ఉదయం 10 గంటలకు మట్టపల్లి చెక్ పోస్టు వద్ద పోలీసులు కంటైనర్ ను పట్టుకున్నారు. ఈ క్రమంలో వారిలో పోలీసులు సెటిల్మెంట్ కు దిగారు. అది కుదరక ఉన్నతాధికారికి తెలియడంతో రాత్రి 8 గంటలకు ఎస్ఐ రామాంజనేయులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ విషయం తెలిసిన సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే మఠంపల్లి పోలీసులపై విచారణ కు ఆదేశించారు. ఎస్ఐ రామాంజనేయులు నిర్లక్ష్యం వల్లనే 16 ఆవులు చనిపోయాయని సర్వత్ర విమర్శలు వెల్వెత్తుతున్నాయి. నిందితులపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. చనిపోయిన ఎద్దులకు పశువైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు.

### పశురవాణా చట్టం..

పశురవాణా చట్టం 1978 ప్రకారం పశువులను ఇతర ప్రాంతాలకు తరలించాలంటే మొదట మండల స్థాయి తీర్మానాన్ని చేయాలి. ఒక వ్యానులో రెండు, లారీలో అయితే నాలుగు మించి పశువులను తరలించకూడదు. పశు వులను తరలించే వాహనంలో గాలి, వెలుతురు సదుపాయం ఉండాలి. అలాగే పశువులకు నీరు, తగినంత ఆహారం కూడా ఏర్పాటు చేయాలి. ప్రతి అరగంటకోసారి పశు వులను వాహనం దింపి అవి కాస్త సేద తీరే విధంగా చర్యలు తీసుకోవాలి.

## కరసేవకులపై తూటాలు దింపిన

# వారితోనే పోటీ

- యూపిలో 75 ఎంపి స్థానాలు గెలువ బోతున్నాం
- మోడీ లాంటి నాయకుడే దేశానికి రక్ష
- ఫలితాల తరవాత ఇవిఎంలపై దుమ్మెత్తి పోయడం ఖాయం
- యూపి ప్రచారంలో అమిత్ షా ఘాటు విమర్శలు



**లక్నో(ప్రశ్న న్యూస్) :** ఈ లోక్‌సభ ఎన్నికలు అయోధ్య రామభక్తులకు, వారిపై తూటాలకు దింపిన వారికి మధ్య పోటీగా మారాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారదశల్లో అత్యంత జాగ్రత్తగా మాట్లాడాలని ఎన్నికల సంఘం హెచ్చరికలు వెలువరించిన తరువాత హోం మంత్రి ఉత్తరప్రదేశ్‌లో బుధవారం నాటి ఎన్నికల సభలలో ఘాటుగా మాట్లాడారు. ఇవి మామూలు ఎన్నికలు కావని, అయోధ్యలో రామాలయనిర్మాణానికి పాటుపడ్డ వారు ఒక వైపు, వారిపై కాల్పులకు ప్రేరేపించిన వారొక్కరు బరిలో నిలిచారని చెప్పారు. డియోరియాలో బిజెపి అభ్యర్థి శశాంత్ మణి త్రిపాఠీ విజయానికి అమిత్ షా బిజెపి తరపున ప్రచారం సాగించారు. విపక్షాలు అయోధ్యలో రామాలయ నిర్మాణానికి 70 ఏండ్ల పాటు అడ్డుగా మారారని తెలిపారు. ప్రధాని మోడీ ప్రమేయంతోనే అయోధ్యలో రామాలయం ఉనికిలోకి వచ్చిందన్నారు. 1990లో ములాయం సింగ్ యాదవ్ సిఎంగా ఉన్నప్పుడు కరసేవకులపై కాల్పుల విషయాన్ని ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించిన అమిత్ షా సమాజ్‌వాది పార్టీ ప్రమాదకరమైనదని తెలిపారు. కాంగ్రెస్‌కు , సమాజ్‌వాది పార్టీ నేతలకు వారిపై వారికే నమ్మకం లేదని , ఎన్నికలలో ఓటమి పాలయినప్పుడల్లా వారు ఇవిఎంలపై నిందలు మోపడం జరుగుతుందని విమర్శించారు. ఇప్పుడు జూన్ 4వ తేదీన కూడా ఇదే జరుగుందన్నారు. ఆ రోజు ఇద్దరు యువరాజులు రాహుల్, అఖిలేష్ యాదవ్ కూడబలుక్కుని విలేకరుల సమావేశం పెడుతారు. తమ ఓటమికి కారణం ఎవిఎంలే అని మరోసారి నిందిస్తారని, ఆ రోజు జరిగేది ఇదే అని అంతకు ముందు మహారాజ్‌గంజ్‌లో పార్టీ అభ్యర్థి పంకజ్ చౌదరి విజయానికి జరిగిన సభలో చమత్కరించారు. ప్రతిపక్షాలకు ప్రధాని అభ్యర్థి లేరని, వారికి ఐదేళ్లలో ఐదుగురు ప్రధానులు ఉంటారని వ్యాఖ్యానించారు. ఇదేమన్నా కిరాణాకొట్టా? 130 కోట్ల మందితో కూడిన దేశం, బహుళ ప్రధానుల పద్ధతి చెల్లనేరుతుందా? వారి పరాజయం తప్పదు, ఇవిఎంలపై నిందలూ తప్పవని స్పష్టం చేశారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో 70 లోక్‌సభ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. 2014 నాటి ఎన్నికల రికార్డును తమ పార్టీ బద్దలు కొడతుందని తెలిపారు. ఈ సారి ప్రధాని మోదీని అనుకూల పవనాలు చాలా బలంగా వీస్తున్నాయన్నారు. బుధవారం ఉత్తరప్రదేశ్‌లో మీడియాకు ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడారు. యూపీలో శాంతి భద్రతలు చాలా బాగున్నాయంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. గతంలో యూపీలో అఖిల్ యాదవ్ ప్రభుత్వ హయాంలో ఉన్న పరిస్థితులు, ప్రస్తుతం యోగి ఆదిత్యనాథ్ హయాంలో ఉన్న పరిస్థితులను ఈ సందర్భంగా అమిత్ షా సోదాహరణగా వివరించారు. 1960 అనంతరం.. మళ్లీ రాష్ట్రంలో శాంతి భద్రతలతోపాటు పరిస్థితులు బాగున్నాయని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ఇక బుందేల్ ఖండ్ ప్రాంత వాసుల కోసం మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు తీసుకు వచ్చిందని వివరించారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన అనేక సంక్షేమ పథకాల వల్ల రాష్ట్ర ప్రజలు లబ్ది పొందారని గుర్తు చేశారు. ఆ క్రమంలో వారంతా మోదీకి బాసటగా నిలుస్తారని చెప్పారు. త ఎన్నికల వేళ రాష్ట్రంలో బీఎస్పీ, ఎస్పీ, ఆర్ఎల్‌డీ, కాంగ్రెస్ పార్టీలకు 43 శాతమే ఓట్ షేర్ ఉండేదన్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు పూర్తిగా మారాయని తెలిపారు. నేడు కాంగ్రెస్, ఎస్పీ ఓట్ షేర్ 26 శాతమే ఉందన్నారు. ఇప్పటి వరకు జరిగిన 5 దశల పోలింగ్‌తో బీజేపీకి 310 స్థానాలు వస్తాయని అమిత్ షా జోస్యం చెప్పారు. ఇక ఈ ఎన్నికల్లో రాహుల్ గాంధీ పార్టీ 40 స్థానాలు కూడా గెలుచుకోలేదని.. అలాగే అఖిలేష్ యాదవ్ సారథ్యంలోని సమాజవాదీ పార్టీ 4 స్థానాలు గెలుచుకుంటుందని అమిత్ షా వ్యంగ్యంగా అన్నారు. జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే.. రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ ప్రెస్‌మీట్ పెట్టి.. తమ ఓటమికి ఈవీఎంలే కారణమంటూ పేర్కొంటారని అమిత్ షా ఎద్దేవా చేశారు. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం 80 లోక్‌సభ స్థానాలున్న సంగతి తెలిసిందే.

# కవిత లీలలు బయటపెట్టిన ఈడీ

## బెయిల్ ఇవ్వకూడదని

## ఈడీ, సీబీఐ విన్నపం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయి తిహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తిహార్‌జైల్లో ఉన్నారు. బెయిల్ కోసం శత విధాలా ప్రయత్నిస్తున్నారు. ఇదే సమయంలో కవితకు బెయిల్ రాకుండా ఈడీ(ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్), సీబీఐ కూడా ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటి వరకు కవితపై దర్యాప్తు సంస్థలే పైచేయి సాధించాయి. తాజాగా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన కవిత తనను అకారణంగా అరెస్టు చేశారని కోర్టుకు తెలిపింది. ఈ సందర్భంగా కవిత లీలలను ఈడీ, సీబీఐ తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

**- సాక్షులకు బెదిరింపులు..**

కవిత ఢిల్లీ లిక్కర్ కేసులో కవితే కీలకమని తెలిపారు. సమన్లు జారీ చేసిన తర్వాత కీలకమైన నాలుగు ఫోన్లను రెండు రోజుల్లో ఫార్మాట్ చేసిందని పేర్కొన్నారు. సాక్షులను బెదిరించడంతోపాటు సాక్షాలను చెరిపివేసే ప్రయత్నం చేశారని వెల్లడించారు.ఆమెకు బెయిల్ ఇవ్వకూడదని కోర్టుకు తెలిపారు.

**- ఆమె సాధారణ మహిళ కాదు..**

కవిత సాధారణ మహిళ కాదని దర్యాప్తు సంస్థలు తెలిపాయి. రాజకీయ సామర్థ్యాలు ఉన్న వ్యక్తని, ఒక రాష్ట్రానికి సీఎంగా పనిచేసిన వ్యక్తి కూతురని పేర్కొన్నారు. విదేశాల్లో ఫైనాన్స్ లో మాస్టర్స్ చేసి వచ్చి, రాజకీయాలలో ఉన్నత స్థానాలను చేపట్టిన వ్యక్తి అని వెల్లడించారు. ఈ కేసులో బుచ్చిబాబు, అరుణ్ పిళ్లైను బెదిరించి తనకు వ్యతిరేకంగా ఇచ్చిన వాంగ్మూలం ఉపసంహరించుకునేలా కవిత ఒత్తిడి చేశారని ఈడీ కోర్టు దృష్టికి తీసుకువెళ్లింది. ఈ క్రమంలోనే రామచంద్రపిళ్లై తన వాగ్మూలం ఉపసంహరించుకున్నారని తెలిపింది. కవిత ఒత్తిడితోనే ఈ పనిచేసినట్లు పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణం సాగిన 10 నెలల కాలంలో హోల్సేల్ వ్యాపారులు మొత్తం రూ.338 కోట్లు నేరపూరితంగా ఆర్జించారని తెలిపారు. అందులో ఇండో స్పిరిట్ సంస్థకు రూ.192 కోట్లు దక్కాయని తెలిపారు.

**- వాట్సాప్ చాట్‌లు..**

ఆ డబ్బు కవితకు చేరినట్లు వాట్సప్ చాట్స్ ఉన్నాయని తెలిపారు. కవిత బినామీగా ఉన్న రామచంద్ర పెళ్లై ఆమె తరపున రూ.32 కోట్లు పొందారని పేర్కొన్నారు. ఈ విషయం కవిత మాజీ ఆడిటర్ బుచ్చిబాబు వాంగ్మూలంలో చెప్పారని తెలిపారు. ఈ రూ. 32 కోట్లలో 4.50 కోట్లు కవిత ఆధ్వర్యంలో నడుస్తున్న ఇండియా అహెడ్ సంస్థకు వెళ్లాయని, అందుకు సంబంధించినవాట్సాప్ చాట్స్ కూడా ఉన్నాయని వెల్లడించారు.

**- 4 ఫోన్లు ఫార్మాట్..**

గతేడాది మార్చి 21న కవిత దర్యాప్తు సంస్థలకు 9 ఫోన్లు అప్పగించారని తెలిపారు. వాటిలో నాలుగు ఫోన్లు ఫార్మట్ చేశారని పేర్కొన్నారు. ఈమేరకు ఎఫ్ఎస్ఎల్ నివేదిక కూడా ఉందని చెప్పారు. ఆమె సాక్షాలను తారుమారు చేస్తున్న కారణంగానే కింది కోర్టు ఆమెకు బెయిల్ ఇవ్వలేదని, ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని కవితకు బెయిల్ ఇవ్వద్దని ఈడీ, సీబీఐ తరపు లాయర్లు కోర్టును కోరారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee